కష్టపడి పని చేసి సంపాదించిన తన సొంత సంపాదనతో జీవించే వారికి మాత్రమే నిజంగా కష్టం విలువ,సంపద విలువ,సమయం విలువ తెలుస్తుంది.

TGTEL/25/A1132

మానవాళికి
# జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..


'జనంవార్త'
మీ వ్యాపార, ఉద్యోగ, రాజకీయ, వివాహ, జన్మదిన తదితర ప్రకటనల కోసం సంప్రదించండి...
సెల్ : 8522 055 889

మేడ్చల్ | సంపుటి : 1 | సంచిక : 349 | బుధవారం , జూన్ 17, 2026 | పేజీలు - 8 | వెల: 2 /- | ఎడిటర్ : దూసరి రవీందర్ గౌడ్



## ఫ్రాన్స్‌లో జీ-7 సదస్సు..
# పీఎం మోడీ హాజరు

**హైదరాబాద్,జూన్ 15 :** ఫ్రాన్స్ వేదికగా 52వ శిఖరాగ్ర జీ7 సదస్సు జరుగుతున్న విషయం తెలిసిందే. తాజాగా ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్ ఆహ్వానం మేరకు పీఎం మోడీ సదురు సదస్సుకు హాజరైయ్యారు. ఆ తర్వాత ఎవియాన్-లెస్-బైన్స్ సరస్సు తీర ప్రాంతంలో పలువురు ప్రపంచ నాయకులతో కలిసి ప్రధాని మోడీ ఫొటోలు దిగారు. ప్రధాని మోడీతో పాటు యూరోపియన్ కౌన్సిల్ అధ్యక్షుడు ఆంటోనియో కోస్టా, ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోని, ఈజిప్టు అధ్యక్షుడు అబ్దెల్ ఫత్తా ఎల్-సిసి, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మాక్రాన్, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్, యూకే ప్రధానమంత్రి కీర్ స్టార్మర్, కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ, జపాన్ ప్రధానమంత్రి సనాయే టకైచి, యూరోపియన్ కమిషన్ అధ్యక్షుడు ఉర్సులా వాన్ డెర్ లేయెన్, బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డా సిల్వా వంటి కీలక ప్రపంచ నాయకులు ఉన్నారు. జీ7 శిఖరాగ్ర సమావేశానికి భారతదేశం 13వ సారి ఈ శిఖరాగ్ర సమావేశంలో పాల్గొనగా, ప్రధానమంత్రి వరుసగా ఏడో ఈ ప్రపంచ వేదికపై పాల్గొంటున్నారు.

## సన్నరకం వరి విత్తనాలు
# సిద్ధం చేయండి

### - రైతు వేదికల వద్ద అందుబాటులో ఉంచండి

- సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించండి
- వ్యవసాయంలో కూడా ఎఐ, టెక్నాలజీ వినియోగం పెరగాలి
- వ్యవసాయ వర్సిటీ నోడల్ ఏజెన్సీగా సాంకేతిక సహకారం
- వ్యవసాయరంగంపై ఉన్నతస్థాయి సమీక్షలో సిఎం రేవంత్ సూచన





**హైదరాబాద్,జూన్ 15 :** ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. నిర్దేశించిన వరిరకాల విత్తనాలను రైతు వేదికలో అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీఆర్‌హెచ్ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. మిగతా2లో...




## ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి
# కట్టుబడి ఉంది

- వాజ్‌పేయ్ పార్కులో స్వచ్ఛభారత్‌లో కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషి

## చిన్న కాంట్రాక్టర్లకు
# 'ప్రజా ప్రభుత్వం' అండ

### - దశలవారీగా పెండింగ్ బిల్లులు క్లియర్ చేస్తాం:ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**హైదరాబాద్,జూన్ 15 :** రాష్ట్రంలోని చిన్న సివిల్ కాంట్రాక్టర్ల సమస్యల పట్ల ప్రజా ప్రభుత్వం అత్యంత మానవీయ కోణంలో స్పందిస్తోందని, వారికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మంగళవారం ప్రజాభవన్ లో బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ప్రతినిధులు, సివిల్ కాంట్రాక్టర్లు డిప్యూటీ సీఎంను మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు రావాల్సిన పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని

మిగతా2లో...

## బిజెపికి లబ్ది చేకూర్చేలా
# సర్ ప్రక్రియ

- కేంద్రానికి తొత్తుగా మారిన ఎన్నికల సంఘం
- బెంగాల్లో 92 లక్షల ఓట్ల తొలగింపే నిదర్శనం
- బూత్ లెవల్ ఏజెంట్ల సమావేశంలో పిసిసి చీఫ్ విమర్శలు



**సంగారెడ్డి,జూన్ 15 :** కేవలం బిజెపికి లాభం చేకూర్చేలా సర్ ప్రక్రియ సాగుతోందని తెలంగాణ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మతతత్వ పార్టీలకు ప్రయోజనం చేకూరేలా ఎస్ఐఆర్ పక్రియ నిర్వహించే కుట్ర జరుగుతుందని విమర్శించారు. మంగళవారం సంగారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో

మిగతా2లో...

## కేసీఆర్ హయాంలో స్కీంలు..
# కాంగ్రెస్‌లో స్కామ్‌లు

- కరోనాలో కూడా కెసిఆర్ రైతుబంధు ఏనాడూ ఆపలేదు
- రేవంత్ ముమ్మాటికీ ఎగవేతల రేవంత్ అంటాను
- కేసులు పెట్టినా భయపడేది లేదన్న హరీష్ రావు



**కరీంనగర్,జూన్ 15 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక కేసీఆర్ హయాంలో స్కీంలు చేపడితే కాంగ్రెస్ పాలనలో రేవంత్ సర్కారు స్కాంలకు పాల్పడుతుందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు అన్నారు. ఎగవేతల రేవంత్ అంటే తనపై తిమ్మాపూర్ స్టేషన్ లో కేసు పెట్టినారని, ఇటీవల నోటీసులు ఇచ్చారని, ఆయన ఎగవేతల రేవంత్ అని మరోసారి అన్నారు. రైతు బంధు రూ. 19వేల కోట్లు ఎగబెట్టారని అన్నారు. కేసీఆర్ హాయాంలో కరోనా లాంటి క్లిష్ట పరిస్థితుల్లో సైతం ఏనాడు

మిగతా2లో...

## హర్మూజ్ ఇక టోల్ ఫ్రీ
# ఏరియా

- నౌకలు స్వేచ్ఛగా వెళ్లేందుకు అనుమతి
- శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుంది
- ఇరాన్‌పై కుదిరిన ఒప్పందాన్ని త్వరలో వెల్లడిస్తా..
- జి 7 సదస్సులో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక ప్రకటన



**ప్యారిస్,జూన్ 15 :** ఫ్రాన్స్‌లో జీ 7 సదస్సు వేదికగా అధ్యక్షుడు ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. హోర్ముజ్ శాశ్వతంగా టోల్ రహితంగా ఉంటుందని వెల్లడించారు. సమ్మిట్‌ను ఉద్దేశించి ట్రంప్ ప్రసంగం చేశారు. ఇరాన్‌తో కుదిరిన శాంతి ఒప్పందంపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి శుక్రవారం నాటికి పూర్తిగా తెరుచుకుంటుందని.. ఇకపై అది శాశ్వతంగా టోల్ ఫ్రీగా అందుబాటులో ఉంటుందని ప్రకటించారు. అలాగే ఇరాన్‌తో కుదిరిన అవగాహన ఒప్పందం పూర్తి వివరాలను త్వరలో వెల్లడిస్తానని.. దీనిపై ప్రత్యేకంగా మీడియా సమావేశం కూడా నిర్వహిస్తానని

మిగతా2లో...

## తెలంగాణ అభివృద్ధిపై మావరి
# పాఠాలు అవసరం లేదు

- తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మా చిత్తశుద్ధి మాకుంది
- హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం పూర్తి సహకారం
- తాము అడ్డుకుంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవు
- అన్ని విధాలుగా అనేక కార్యక్రమాలు చేపట్టాం
- రేవంత్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించన కిషన్ రెడ్డి




## అన్నలు లేరని అలుసు
# తీసుకుంటే ఖబర్దార్

- ఇప్పుడు వారంతా మా పార్టీలోనే ఉన్నారు
- సింగరేణిలో అక్రమాలను నిలదీస్తూనే ఉంటాం
- బొగ్గుబాయి బాటలో కవిత వెల్లడి



2 బుధవారం, జూన్ 17 2026 STATE NEWS

మానవాళికి జనంవార్త ప్రతి అక్షరం.. జనం కోసం..

TGTEL/25/A1132

# సన్నరకం వరి విత్తనాలు సిద్ధం చేయండి

(మొదటి పేజీ తరువాయి)

బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశర చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశిరచారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు. రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చిన్న కాంట్రాక్టర్లకు 'ప్రజా ప్రభుత్వం' అండ

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేయగా, ఉపముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. చిన్న కాంట్రాక్టర్లు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకునే ఆర్థిక శాఖ ప్రతినెలా నిరంతరాయంగా బిల్లులను చెల్లిస్తోందని ఈ సందర్భంగా భట్టి విక్రమార్క వారికి గుర్తుచేశారు. పెండింగ్ బకాయిల క్లియరెన్స్ కోసం ప్రభుత్వం ఒక స్పష్టమైన ప్రణాళికతో ముందుకు వెళ్తోందని ఆయన వివరించారు. రాష్ట్రంలో చిన్న కాంట్రాక్టర్లకు దశలవారీగా పెండింగ్ బిల్లులన్నింటినీ పూర్తిగా చెల్లించి చిన్న కాంట్రాక్టర్లను ఆదుకుంటామని డిప్యూటీ సీఎం భరోసా ఇచ్చారు. అంతకుముందు మధ్యాహ్నం కాంట్రాక్టర్ల ప్రతినిధులు రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో చర్చలు జరిపారు. అనంతరం ప్రజాభవన్‌కు చేరుకుని, మంత్రి కోమటిరెడ్డితో జరిగిన చర్చల సారాంశాన్ని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు వివరించారు. పెండింగ్ బిల్లుల చెల్లింపులపై ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఇచ్చిన సానుకూల హామీతో తాము ఎంతో సంతృప్తి చెందామని, ఈ నెల 18న చేపట్టదలచిన 'చలో హైదరాబాద్' కార్యక్రమాన్ని వాయిదా వేసుకుంటున్నట్లు బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర చైర్మన్ రవీందర్ రెడ్డి ప్రకటించారు. తమ సమస్యల పరిష్కారానికి సానుకూలంగా అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలకు అసోసియేషన్ తరఫున ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో అసోసియేషన్ జాతీయ ఉపాధ్యక్షులు వి. సత్యమూర్తి, మాజీ జాతీయ అధ్యక్షులు ఎస్.ఎన్. రెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు డి.వి. ఎన్. రెడ్డి, సుగుణాకర్ రావు, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, ప్రభాకర్, శ్యామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపికి లబ్ది చేకూర్చేలా సర్ ప్రక్రియ

(మొదటి పేజీ తరువాయి)

ఎస్ఐఆర్‌పై బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో టీపీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పశ్చిమ బెంగాల్‌లో ఎస్ఐఆర్ పేరుతో 92 లక్షల ఓట్లను అక్రమంగా తొలగించారని వివరించారు. ఈ పక్రియలో ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, జగ్గారెడ్డితోపాటు తన ఓటు గల్లంతు అయినా ఆశ్చర్య పోనక్కర్లేదని వ్యంగ్యంగా అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని ,అలాంటి దేశంలో కేంద్ర ఎన్నికల సంఘం బీజేపీకి తొత్తుగా మారిందని ఆరోపించారు. 2002లో ఎస్ఐఆర్ పక్రియ పారదర్శకంగా జరిగిందని.. కానీ ప్రస్తుతం వారికి ఓట్లు పడవనుకుంటే వాటిని తొలగిస్తుందన్నారు. తమ ఓట్లు క్షేమంగా ఉండాలంటే బీఎల్ఏ కీలకంగా పని చేయాల్సి ఉంటుందని చెప్పారు. రాజకీయాల్లో తనకు దామోదర రాజనర్సింహ ఓనమాలు నేర్పించారని గుర్తు చేసుకున్నారు. ఈ దేశంలో అతికొద్దిమంది నిజాయితీ పరుల్లో మీనాక్షి నటరాజన్ ఒకరని పేర్కొన్నారు. అకారణంతోనే ఆమె రాజ్యసభ నామినేషన్ పత్రాన్ని తిరస్కరించారని తెలిపారు. బీజేపీ వాళ్లకి కనికరం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరంతరం అధికారంలో ఉండి చక్రవర్తుల్లా ఉండాలని బీజేపీ నేతలు అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. మీ కంటే పెద్ద చక్రవర్తులే నేలమట్టం అయ్యారు.. ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు ఎంత..? అని ప్రశ్నించారు. అధికారం శాశ్వతం అనుకుంటే.. వారు మూర్ఖులే అవుతారన్నారు.

దేవుళ్లకు ఎవరు వ్యతిరేకం కాదు.. కానీ దేవుడి పేరు చెప్పనిదే బీజేపీ వాళ్లకు ఓట్లు పడవన్నారు. ఏడాదిలో చాలాసార్లు టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పూజలు నిర్వహిస్తారని.. కానీ దేవుళ్ల పేరుతో తాము ఓట్లు అడిగమన్నారు. ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని.. ఉన్న ఉద్యోగాలను తీసేస్తున్నారంటూ కేంద్రంపై టీపీసీసీ చీఫ్ నిప్పులు చెరిగారు. ఇకపోతే జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వెనుక బీజేపీ ఉందని టీపీసీసీ చీఫ్ విమర్శించారు. కమలం పార్టీ ఆడించినట్టే.. ఆయన ఆడుతున్నారని ఆరోపించారు. మీ సానుభూతి తమకేం అవసరం లేదని పవన్‌కు స్పష్టం చేశారు. మీ కుట్రలు ప్రజలు గమనిస్తున్నారని పవన్‌కు సూచించారు. తెలంగాణ వచ్చినప్పుడు 10 రోజులు అన్నం తినలేదని పవన్ వ్యాఖ్యలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ 12 ఏళ్లలో తెలంగాణకు ఏం చేశారో చిట్టా ఇవ్వాలని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డిని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు ఆయన కౌంటర్ ఇచ్చారు. కేంద్రం నుంచి రాష్టానికి ఇంకా నిధులు రావాల్సి ఉందన్నారు. విభజన హామీలను ఇప్పటి వరకు నెరవేర్చులేదంటూ కేంద్ర ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు మీరు సబర్మతి కట్టుకో వచ్చు.. తాము మూసి ప్రక్షాళన చేస్తామంటే నిధులు ఇవ్వరని అసహనం వ్యక్తం చేశారు. వీటికి సమాధానం చెప్పాలంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి స్పష్టం చేశారు. ఓ వైపు బీజేపీ, మరో వైపు బీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పోతున్నారని పేర్కొన్నారు. మంత్రి దామోదర రాజనర్సింహ, టీజీఐఐసీ చీఫ్ నిర్మలా జగ్గారెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు.

# కేసీఆర్ హయాంలో స్కీంలు..కాంగ్రెస్‌లో స్కామ్‌లు

(మొదటి పేజీ తరువాయి)

ఆపలేదని గుర్తు చేశారు. కరీంనగర్ జిల్లా అల్గునూర్ లో మానకొండూర్ నియోజకవర్గ స్థాయి డిజిటల్ సభ్యత్వ నమోదు తో పాటు సర్ పై విస్తృత స్థాయి సన్నాహక సమావేశం మంగళవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన హరీష్ రావుకు అల్గునూర్ లో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ మేనిఫెస్టోలో చెప్పని కేసీఆర్ ప్రభుత్వంలో రైతు బంధు, రైతు భీమా, కళ్యాణ లక్ష్మి లాంటి స్కీంలను కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తే సివిల్ సప్లైలో, సింగరేణిలో, హామ్ రోడ్లలో, పిల్లలకు అన్నం పెట్టే గుడ్లలో, బట్టలలో స్కాంలు రేవంత్ సర్కాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఉపాధి కూలీలకు రూ.12వేలు ఇవ్వడం లేదని, మహిళలను కోటీశ్వరులను చేస్తామన్న రేవంత్ కుటుంబం కోటీశ్వరులు అవుతున్నారని విమర్శించారు. జిల్లాకు చెందిన బీసీ, ఎస్సీ సంక్షేమ మంత్రులకు తెలియకుండా స్కాంలు జరుగుతున్నాయని, జిల్లా పరువు పోతుందని, రూ.2వేల కోట్ల స్కాం జరిగినా వారికి తెలియలేదని, ఇందులో ఎనుమల వారిదే రాజ్యం నడుస్తోందన్నారు. పతకాల అమలుకు ఖజానా లేదంటున్న రేవంత్ ఫుట్ బాల్ ఆటకి, అందాల పోటీలకు, వాస్తు పేరుతో సచివాలయ పనులకు, పలుచోట్ల క్యాంపు ఆఫీసులకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నాడని, ఆయనకు రైతులు, మహిళల పట్ల, పేదల పట్ల మనస్సు లేదని విమర్శించారు. మన సొమ్మును ఇతర రాష్ట్రాల్లో ప్రకటనలకు, ఎన్నికలకు, ఢిల్లీకి పంపిస్తున్నాడని ఆరోపించారు. కమిషన్లు రావని పేదల పథకాలు అమలు చేయడం లేదని, కమిషన్లు వచ్చే పనులను రేవంత్ చేపడుతున్నాడని విమర్శించారు. ఓట్లు పెట్టి దేవుణ్ణి మోసం చేసిన ఎగువేతల రేవంత్ రెడ్డి విద్యార్థులను, నిరుద్యోగులను, రైతులను. మోసం చేస్తున్నాడని అన్నారు. రైతు భీమా ప్రీమియం గడువు పూర్తయి నాలుగు నెలలు అయిందని, రైతులు చనిపోతే ఆ కుటుంభాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. డిస్కం పేరుతో రైతులకు విద్యుత్తు కోతను తీసుకురానున్నారని



ఆరోపించారు. రిజర్వాయర్లు, మెయిన్ కెనాల్స్ పూర్తి చేసి వేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వముదేనని, పిల్ల కాలువలు పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. అడుగడుగునా రైతులను వేధిస్తున కాంగ్రెస్ కి ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులపై కేసులు పెట్టి వేధిస్తున్న కాంగ్రెస్ ఓటమి అంచున ఉందన్నారు. వడ్లుకొనే తెలివిలేని రేవంత్ బీఆర్ఎస్ ని మొలకెత్తనివ్వనని అంటున్నారని ఎద్దేవా చేశారు. రేవంత్ పరిస్థితి ఆయనకు అర్థమైందని, ఆయన పని అయిపోయినందునే అధికారులు ఆయన మాట వినడం లేదని ఎద్దేవా చేశారు. తెలంగాణ బాగుండాలంటే బీఆర్ఎస్ మళ్లీ గెలిచి కేసిఆర్ ముఖ్యమంత్రి కావాలని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు మనస్ఫూర్తిగా ఉద్యమం చేసినారని, 2001లో అన్నీ జడ్పీటీసీ, ఎంపీపీ స్థానాలను గెలుపొందిన నియోజకవర్గములో కరుడుగట్టిన కార్యకర్తలున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో 24 గంటల నాణ్యమైన కరెంటు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వంలో పదకొండు గంటలకు తగ్గిందని, రైతు డిస్కంను ప్రవేశపెట్టి ఆరు ఏడు గంటలకే కుదించనున్నారని తెలిపారు. రైతు డిస్కం పేరిట సోలార్, విండ్ పవర్ ఇచ్చేలా చూస్తున్నారని, రాత్రి పూట కరెంటు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. రైతుల ఉసురు తీసేందుకు రైతు డిస్కంలను తీసుకురానున్నారని ఆరోపించారు. ఇలాంటి రేవంత్ కి రైతులు ఎవరైనా ఓటు వేస్తారా అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ రైతులు సైతం కేసీఆర్ ని గుర్తు చేస్తున్నారని, రేవంత్ కి ఓటు వేసేందుకు సిద్దంగా లేరని అన్నారు. రీఎంబర్స్ మెంట్ ని నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలల్లో సర్టిఫికెట్లు ఇవ్వకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని హరీష్ రావు ఆరోపించారు. బలహీన వర్గాల పిల్లలంటే రేవంత్ కి ఇష్టం లేదన్నారు. ఇప్పటి వరకు సీఎం, మంత్రులు రీ ఎంబర్స్ మెంట్ విషయం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఉన్నత విద్యకు 30లక్షల మంది విద్యార్థులు దూరమై ఒక తరం వెనుకబడే ప్రమాదం ఉందన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు ఇస్తున్న రేవంత్ సర్కారు పేద విద్యార్థులకు ఇవ్వడానికి మనస్సు రావడం లేదని విమర్శించారు. రెండు లక్షల ఉద్యోగాలిస్తామని చెప్పిన రేవంత్ కేవలం 16వేల ఉద్యోగాలు మాత్రమే ఇచ్చిందని, నిరుద్యోగులను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రాన్ని సస్యశ్యామం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనని, 23 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరందించినట్లు తెలిపారు. ప్రాజెక్టులు, ప్రధాన కాలువలు పూర్తి చేసినట్లు, పిల్ల కాలువలు అక్కడక్కడా పూర్తి చేస్తే మరిన్ని ఎకరాలకు నీరు అందించవచ్చన్నారు. ప్రతీ 20 ఏళ్లకోసారి ఓటరు జాబితా సవరణ (సర్) ని ఎన్నికల కమిషన్ చేపడుతుందని, దీనిపై బీఆర్ఎస్ కార్యకర్తలు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. విచారణ సమయంలో అధికారుల వెంట బీఆర్ఎస్ బూత్ ఇంచార్జీలు ఉండాలని సూచించారు. రివిజన్ సమయంలో ఇతర పార్టీల వారి పేర్లను తొలగించే ప్రమాదం ఉందని, జాగ్రత్తగా గమనించాలని తెలిపారు. ఈ సమావేశమంలో బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి జీవన్ రెడ్డి, ఎమ్మెల్యేలు గంగుల కమలాకర్, పాడి కౌశిక్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్.రమణ, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణా రావు, ఇంచార్జీ రవీంధర్ రావు, కార్పోరేటర్ కాల్వ మల్లేశం, నాయకులు రవీందర్ సింగ్, ఎర్రోళ్ల శ్రీనివాస్, చల్ల హరిశంకర్, కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, రావుల రమేష్, సిద్దం వేణు, తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉంది

**విజయవాడ,జూన్ 15 :**కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోదీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలశాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు. ఒక రోజు పర్యటనలో భాగంగా విజయవాడ చేరుకున్న ఆయన.. నగరంలోని వాజ్‌పేయీ పార్కులో స్వచ్ఛభారత్‌లో భాగంగా చీపురు పట్టి చెత్త ఊడ్చారు. భాజపా రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యే సుజనా చౌదరితో కలిసి పార్కులో మొక్కలు నాటారు. అనంతరం పార్క్‌కు వచ్చిన వాకర్స్‌తో ముచ్చటించారు. దేశంలో అత్యధిక కాలం సేవలందించిన ప్రధానిగా.. నరేంద్ర మోదీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. 2014కు ముందు భారత ఆర్థిక వ్యవస్థ అత్యంత క్షీణ దశలో ఉం దని.. మోదీ ప్రధాని అయ్యాక అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ఆర్థిక వ్యవస్థగా భారత్ రూ పాంతరం చెందిందని పేర్కొన్నారు. రైల్వే ఎలక్ట్రిఫికేషన్ జరిగిన రెండో దేశం భారత్ అని వివరిం చారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తులు 8 రెట్లు పెరిగాయి. అమరావతి కోసం హడ్కో నుంచీ రూ.11వేల కోట్లు ఇచ్చామన్న జోషి.. అమరావతి కనెక్ట్ చేస్తూ ప్రత్యేక రైల్వే లైన్ కోసం నిధులు సమకూర్చినట్లు గుర్తుచేశారు. రాష్ట్ర అబివృద్ధి కోసం చంద్రబాబు, పవన్, మాధవ్ కలిసి బాగా పని చేస్తున్నారని ప్రహ్లాద్ జోషి కితాబిచ్చారు. రాజధాని అమరావతికి రోడ్, రైల్వే కనెక్టివిటీ పెంచుతున్నామని వెల్లడించారు.అమరావతి అభివృద్ధికి కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నట్టు చెప్పారు.

# హార్మూజ్ ఇక టోల్ ఫ్రీ ఏరియా

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు.ఇరాన్‌తో కుదిరిన ఈ ఒప్పందాన్ని అమెరికా కాంగ్రెస్ పరిశీలనకు పంపనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఈ ఒప్పందంలో ఇరాన్ అణ్వాయుధాలను అభివృద్ధి చేయబోదని స్పష్టంగా పేర్కొన్నామని వెల్లడించారు. ఇరాన్‌తో చర్చల తొలి దశ విజయవంతంగా పూర్తైందని.. రెండో దశ చర్చలు మరింత వేగంగా పూర్తవు తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇరాన్ ఒప్పందానికి సంబంధించిన పూర్తి పాఠ్యాన్ని అధికారిక కార్యక్రమంలో విడుదల చేస్తానని వెల్లడించారు. అమెరికా-ఇరాన్ మధ్య ఇటీవల కుదిరిన శాంతి ఒప్పందం ప్రపంచ రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. ముఖ్యంగా హార్మూజ్ జలసంధి పునఃప్రారంభం ప్రపంచ ఇంధన మార్కెట్లకు ఊరటనివ్వనుంది. ఇదిలా ఉండగా.. ఇరాన్ ప్రభుత్వ టెలివిజన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాతో ఒప్పందం అనంతరం ఇరాన్‌కు చెందిన చమురు ట్యాంకర్లు, ఇతర వాణిజ్య నౌకలు మళ్లీ సముద్ర మార్గంలో ప్రయాణాలు ప్రారంభించాయని వెల్లడించింది. అమెరికా విధించిన నౌకాదళ దిగ్బంధనం సడలింపుకు ఇది సంకేతమని పేర్కొంది. ప్రస్తుతం మూడు ఇరానియన్ చమురు ట్యాంకర్లు ఉత్తర హిందూ మహాసముద్రంలో ప్రయాణిస్తుండగా.. మరో రెండు నౌకలు అవసరమైన సరుకులు, పశువుల మేతతో దక్షిణ ఇరాన్ నౌకాశ్రయాల వైపు వెళ్తున్నాయని ఇరాన్ మీడియా తెలిపింది. ఏప్రిల్ 13 నుంచి అమల్లో ఉన్న అమెరికా నౌకాదళ ఆంక్షల నేపథ్యంలో ఇరాన్ నౌకల రాకపోకలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. అయితే తాజా ఒప్పందంతో ఆ దిగ్బంధనాన్ని ఎత్తివేసే పక్రియ అమలులోకి వచ్చిందని ఇరాన్ వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిణామం ప్రపంచ చమురు సరఫరా వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.ు

# తెలంగాణ అభివృద్ధిపై మావరి పాఠాలు అవసరం లేదు

**న్యూఢిల్లీ,జూన్ 15:** తెలంగాణ అభివృద్ధిపై తమకెవరూ పాఠాలు చెప్పాల్సిన పనిలేదని, ఎవరి కోసమో తాము తెలంగాణ అభివృద్ధికి పాటుపడడం లేదని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. దేశవ్యాప్తంగా మిగతా మెట్రో రైలు ప్రాజెక్టుల మాదిరిగానే హైదరాబాద్ మెట్రోకు కేంద్ర ప్రభుత్వం సహకారమందిస్తోందని కిషన్‌రెడ్డి అన్నారు. సాంకేతిక, ఆర్థిక విషయాలపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వాలు సహకరిస్తే ప్రాజెక్టులు సాకారమవుతాయన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి విమర్శల నేపథ్యంలో దిల్లీలో కిషన్‌రెడ్డి మీడియా సమావేశం నిర్వహించారు. తాను వద్దంటే ప్రాజెక్టులు ఎక్కడా ఆగవని చెప్పారు. మెట్రో ప్రాజెక్టుకు సంబంధించి అనేక మార్పులను రాష్ట్రానికి కేంద్రం సూచించిందన్నారు. ప్రాజెక్టులను దొడ్డిదారిన ఆపే సంస్కృతి భాజపాకు లేదని.. కాంగ్రెస్‌కే ఉండొచ్చని వ్యాఖ్యానించారు. ఎవరి కోసమూ ప్రాజెక్టులను అడ్డుకోబోమన్నారు.తెలంగాణ అభివృద్ధి పట్ల మాకు చిత్తశుద్ధి ఉంది. గతంలో మెట్రో ఫేజ్-1కు కేంద్రం రూ.1,250 కోట్లు మంజూరు చేసింది. అనాలోచితంగా, దుందుడుకు ధోరణిలో సీఎం మాట్లాడటం సమంజసం కాదు. నాతో పాటు ప్రధాని మోదీ, కేంద్రానికి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ సర్టిఫికెట్ అవసరం లేదు. మేం రేవంత్‌రెడ్డికి కాదు.. తెలంగాణ ప్రజలకు జవాబుదారీ. రాష్ట్ర అభివృద్ధి కోసం 12 ఏళ్లుగా పనిచేశాం.. ఇప్పుడూ పనిచేస్తాం. ఇచ్చిన హామీలను తు.చ. తప్పకుండా అమలు చేస్తున్నాం. తెలంగాణ, హైదరాబాద్ అభివృద్ధి పట్ల మాకెవరూ పాఠాలు చెప్పనక్కర్లేదన్నారు. తెలంగాణ బిడ్డగా ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేశాను. దిల్లీకి వచ్చి రెండుసార్లు ధర్నా చేశాం. బిల్లు ఆమోదం పొందిన తర్వాతే ఏపీ భవన్‌లో ఆమరణ దీక్ష విరమించా. రైల్వేస్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్, నేడు రేవంత్‌రెడ్డికి లేఖలు రాశా. రేవంత్ కోరితే కాకుండా.. కేంద్ర ప్రభుత్వమే బాధ్యతగా తీసుకుని రైల్వేస్టేషన్ల అభివృద్ధి పనులు చేపట్టింది. తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు.

# అన్నలు లేరని అలుసు తీసుకుంటే ఖబర్దార్



**మంచిర్యాల,జూన్ 15 :** తెలంగాణ రక్షణ సేన అధినేత్రి కవిత తలపెట్టిన భూగర్భగని వద్ద 'బొగ్గుబాయి' కార్యక్రమంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే 7 గని ఆవరణలోకి వెళ్లేందుకు ప్రయత్నించిన కవిత, టీఆర్ఎస్ శ్రేణులు, కార్మికసంఘం నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది. గేట్లను తోసుకొని కవిత, పార్టీ శ్రేణులు గని ఆవరణలోకి దూసుకెళ్లారు. 'బొగ్గు బాయి' కార్యక్రమంలో తమను అడుగడుగునా సింగరేణి యాజమాన్యం అడ్డుకుంటుందని, కార్మికులతో కలిసి గేట్ మీటింగ్ పెట్టుకునే హక్కు తమకు ఉందని ఈ సందర్భంగా కవిత అన్నారు. సింగరేణి యాజమాన్యం కార్మికులకు కనీసం తాగునీటి సౌకర్యం కూడా కల్పించకుండా మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడుతోందని ఆరోపించారు. అడవిలో అన్నలు లేరని సింగరేణి యాజమాన్యం కార్మికులను వేధిస్తోందన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రశ్నల వర్షం కురిపించారు. కవిత మాట్లాడుతూ.. 'గతంలో రాహుల్, రేవంత్, భట్టి సింగరేణిలో పర్యటించలేదా? కార్మికుల సమస్యలు తెలుసుకుంటే తప్పేంటి?. పోలీసులను పెట్టుకుని ఎన్నిరోజులు అధికారంలో ఉంటారు?. కార్మికుల సమస్యలపై టీఆర్ఎస్ నిరంతరం పోరాడుతుంది' అని అన్నారు. ఈ సందర్భంగా మావోయిస్టులపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అడవిలో అన్నలు ఉంటే.. అప్పట్లో ఇక్కడ ధైర్యం ఉండేది. సింగరేణి అధికారులు పద్ధతిగా పనిచేసేవారు. అడవిలో అన్నలు లేరని, అడిగే దిక్కులేదని.. సింగరేణి యాజమాన్యం అనుకుంటోంది. కానీ, అడవిలో అన్నలందరూ ఇప్పుడు టీఆర్ఎస్‌లోనే ఉన్నారు. కార్మికుల హక్కులకు భంగం కలిగిస్తే వెంటాడుతాం అని అన్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ఎరువులు, విత్తనాలపై భరోసా ఏదీ ..?

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో నైరుతి ప్రవేశించినా ఇప్పటికీ ఆశించిన వర్షాలు పడడం లేదు. రైతులు ఖరీఫ్‌కు సన్నద్ధం అవుతున్నా, అప్పుడే తొందరపడవద్దని, విత్తనాలు వేసుకోవద్దని వ్యవసాయాధికారులు హెచ్చరి స్తున్నారు. మరోవైపు సన్నరకాలను, డిమాండ్ ఉన్న వంగడాలనే వేయాలని తెలంగాణ ప్రభుత్వం తాజాగా సూచించింది. నిజానికి ఏ పంటలు వేయాలో రైతులకు సూచించి, అందుకు అనుగుణంగా ఎరువులు, విత్తనాలను సరఫరా చేసే విధానం అవంబించి ఉంటే ఇవాళ వ్యవసాయ సంక్షోభం ఉండేది కాదు. ఏ భూములు ఏ పంటలకు అనువో ఇన్నేళ్లయినా గుర్తించి, రైతులను వ్యవసాయానికి అనుగుణంగా సన్నదం చేయడంలో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. మరోవైపు ఎల్‌నినో భయ పెడుతున్న వేళ రైతులకు తగిన సూచనలు, సలహాలు చేయడం లేదు. ప్రణాళికలు సిద్దం చేయడం లేదు. అందుకే ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఏటా రైతులు బలవుతున్నారు. నీటి లభ్యత, భూముల వివరాల ఆధారంగా పంటలు పండించే పద్ధతి కానరావడం లేదు. రైతులు కూడా తమకు తెలిసిన వరిని పండిస్తున్నారు. డిమాండ్ ఉన్న పంటలు పండించి, ఆర్థికంగా ఎదగడం లేదు. కాగా ఈ ఏడాది సాధారణ వర్షపాతం కంటే తక్కువ నమోదవుతుందని ఐఎండి. అంచనా వేసింది. ఎల్‌నినో రాష్ట్రంపై ప్రభావం చూపుతుందని రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు వెల్లడించాయి. అందుకు తగ్గ ప్రణాళికలతో సన్నద్ధం కావాలని ఆదేశించినా., అదేమిటో రైతులకు బోధపడడం లేదు. రాష్ట్రంలో అత్యధికంగా వ్యవసాయం సాగేది ఖరీఫ్‌లోనే. నిరుడు పంటల సరళిలో మార్పులు చోటు చేసుకున్నప్పటికీ మొత్తంగా విస్తీర్ణ పరంగా సాధారణ సాగు నమోదైంది. అయితే వర్షాభావం, అకాల, భారీ వర్షాలు, తుపాన్లతో పంట నష్టాలు సంభవించి అన్నదాతలను ఆర్థికంగా నష్టపరిచాయి. కీలక సమయంలో వర్షాల్లేక కొన్ని ప్రాంతాల్లో పంట నష్టం వాటిల్లింది. ఖరీఫ్‌లో డ్రై స్పెల్ వందల మండలాలల్లో తిష్ట వేసినా ప్రభుత్వం కేవలం పెద్దగా పట్టించుకోలేదు. ఎపిలో రబీలో దుర్భిక్ష పరిస్థితులు విస్తరించగా



51మండలాల్లో కరువును ప్రకటించి చేతులు దులుపుకుంది. ప్రకటించిన మండలాల్లో కూడా రైతులకు ఎలాంటి ప్రత్యేక సహాయమూ చేయలేదు. ఇంకో వైపు ఖరీఫ్, రబీ రెండు సీజన్లలో రైతులకు ఏ పంటకూ ధర రాక, ధర ఇప్పించేందుకు ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టక రైతులు నష్టాలను చవిచూశారు. కేంద్రం కూడా ఒక పద్ధతి ప్రకటించడం లేదు. ఎల్‌నినోతో ఏ పంటలు వేసుకోవాలో, దేనికి మద్దతు ఇస్తరో తెలియడం లేదు. తెలంగాణలో మక్కజొన్న, జొన్న పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు. వాటికి గిట్టుబాటు ధరలు లేక తల్లడిల్లారు. పంటలు కొనుగోలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయ్యింది. ఖరీఫ్ ముంచుకొస్తున్నా, నేటికీ సక్రమంగా ధాన్యం సేకరణ జరగలేదు. ఇకపోతే ఈఖరీఫ్‌లో సేద్యానికి రైతులకు అత్యవసరంగా కావాల్సినవి నాణ్యమైన విత్తనాలు,ఎరువులు, క్రిమిసంహారక మందులు, పెట్టుబడులు. రైతులకు అవసరమైన మొత్తం విత్తనాల్లో ప్రభుత్వం రాయితీపై అందించేవి 30 శాతమే. అవీ కొన్ని పంటలకే పరిమితం. ఎపిలో వేరుశనగ విత్తనాల పంపిణీ ఏర్పాట్లు ఆలస్యమయ్యాయి. వరి, కందులు, ఇతర అపరాలూ అంతే. పచ్చిరొట్ట పంట విత్తనాలిస్తున్నామంటున్నా బహిరంగ మార్కెట్ ధరలే రాయితీ విత్తనాలకూ నిర్ణయించారు.



రాయితీ విత్తనాల పంపిణీ యావత్తూ అదే తీరు. సీజన్ ప్రారంభానికి ముందు నుంచీ కేంద్రం ఆదేశాలతో యూరియా, డిఎపి వాడకాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక యాప్‌లని, కార్డులని, పైలెట్ ప్రాజెక్టులని ప్రహసనం లేవనెత్తి రైతుల్లో, ముఖ్యంగా కౌలు రైతుల్లో గుబులు రేపింది. నిరుడు ప్రభుత్వ ముందుచూపు లేక యూరియా దొరక్క రైతులు ఇబ్బంది పడగా, ఆ పరిస్థితులే ఇంకా కొనసాగుతున్నాయి. నకిలీ, కల్తీ, అనుమతుల్లేని పత్తి విత్తనాల బెడద ఉండనే ఉంది. కేంద్రం పెంచిన డీజిల్, పెట్రోలు ధరలు, ఎరువుల ధరలు రైతాంగాన్ని కుంగదీస్తున్నాయి. తొలకరి సంకేతాలతో రైతన్నలు సాగుకు సిద్ధమయ్యేందుకు కావాల్సిన పెట్టుబడులు సమకూర్చడంపై ప్రభుత్వంలో నెలకొన్న స్తబ్దత ఆందోళన కలిగిస్తుంది. ఎపిలో కౌలు రైతులకు రెండేళ్లల్లో ఒక్క రూపాయి ఇవ్వలేదు. ఈసారైనా ఇస్తారో లేదో తెలీదు. కౌలు రైతులకు గుర్తింపు కార్డుల ఊసే లేదు. నిరుడు అక్టోబర్‌లో మొంథా తుపాన్ రాగా నేటికీ రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వలేదు. పంటల బీమా సొమ్ము లేదు. కరువు మండలాల్లో రైతులకు పరిహారం లేదు. రెండేళ్లల్లో రైతులకు సున్నా వడ్డీ రూపాయి కూడా విడుదల చేయలేదు. వార్షిక రుణ ప్రణాళిక లక్ష్యాలు పుస్తకాలకే పరిమితం అయ్యింది. ప్రాజెక్టుల కింద నీటి విడుదలకు షెడ్యూల్ ఇచ్చినా ఎల్‌నినో, వర్షాభావాలను పరిగణనలోకి తీసుకోవాలి. సేద్యం సజావుగా సాగాలంటే రైతుల అవసరాలన్నింటినీ తీర్చేందుకు ప్రభుత్వంలో చిత్తశుద్ధి, ముందుచూపు, సన్నద్ధత అవసరం. ఇకపోతే తెలంగాణలో ప్రభుత్వం తీరు సక్రమంగా కనిపించడం లేదు. దేశీయంగానే కాకుండా అంతర్జాతీయ మార్కెట్‌లోనూ డిమాండ్ ఉన్న 8 రకాల మేలైన వరి వంగడాలనే సాగు చేసేలా రైతులను ప్రభుత్వం ప్రోత్సహించాలని వ్యవసాయ విశ్వవిద్యాలయ ఆచార్యులు, శాస్త్రవేత్తలు సూచించారు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా అవగాహన సదస్సులను నిర్వహించాలన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సబ్‌కమిటీ ఎనిమిది రకాల వంగడాలను సాగు చేయించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని శాస్త్రవేత్తలు మంత్రులకు సూచించారు. ఈ వంగడాలకు మార్కెట్‌లో ఉన్న డిమాండ్ వల్ల ప్రభుత్వ మద్దతు ధర కంటే చాలా ఎక్కువ ధర లభించే అవకాశం ఉందన్నారు. ముఖ్యంగా అమెరికా, ఆస్ట్రేలియా, యూర్‌పలలో ఈ బియ్యానికి విపరీతమైన ఆదరణ ఉందని, వీటికి విత్తనాల కొరత కూడా లేదని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరల్లో వచ్చే ఒడిదొడుకుల నుంచి రైతులకు రక్షణ లభించాలన్నా ఈ 8 రకాల సాగు ఒక్కటే మార్గమని తెలిపారు. రాష్ట్రంలో సాగవుతున్న అన్నిరకాల సన్న బియ్యానికి మార్కెట్‌లో ఆదరణ లభించడం లేదని, కొన్నిరకాల ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్నప్పుడు నూకలు ఎక్కువగా వస్తున్నాయని పౌర సరఫరాల శాఖ అధికారులు మంత్రులకు వివరించారు. డిమాండ్ లేని రకాల సాగును క్రమంగా తగ్గించి, ఎగుమతులకు ఉపయోగపడే నిర్దిష్ట రకాలనే ప్రోత్సహించాలని అభిప్రాయపడ్డారు. అయితే ఇది క్షేత్రస్థాయిలో రైతులకు చేరాలి. వారికి సక్రమంగా విత్తనాలు సరఫరాచేసి, అవే పంటలు పండించేలా ప్రోత్సహించేందుకు నడుం బిగించాలి. అప్పుడే సత్ఫలితాలు సాధించగలం.

## అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం

**అయినా పలు రకాల అనుమానాలు చక్కర్లు**

**ఇరాన్‌కు 300 మిలియన్ డాలర్ల పరిహారం అంటూ వార్తలు**

**అలాంటిదేమీ లేదని ట్రూత్‌లో వెల్లడించిన ట్రంప్**

**అణ్వాయుధాలపై ఖచ్చితమైన ఒప్పందం కోసం పట్టు**



**న్యూయార్క్,జూన్16:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరినప్పటికీ ఇంకా అనుమానాలు తొలగడం లేదు. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో ఈ మేరకు స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు. ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండవద్దు అని దశాబ్దాలుగా పోరాటం చేస్తున్నానని, దీన్ని జీవిత మిషన్‌గా భావించానని అన్నారు. డీల్ కుదిరినా, కుదరకపోయినా, ఇరాన్ వద్ద న్యూక్లియర్ వెపన్ ఉండబోదన్నారు. ఇజ్రాయెల్ ప్రధానిగా తాను ఉన్నంత కాలం ఇలా జరగబోదన్నారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందంతో పశ్చిమాసియాలో సంక్షోభానికి తెర పడింది. అయితే, ఈ ఒప్పందం ట్రంప్ యంత్రాంగంలో విభేదాలను బయటపెట్టింది. అణ్వాయుధాలు విడిచిపెట్టాలన్న నిర్ణయానికి ఇరాన్ కట్టుబడి ఉంటుందా అనే విషయంపై కొందరు సీనియర్ అధికారులు అనుమానాలు వ్యక్తంచేసినట్లు అమెరికా మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఒప్పందం తుది దశకు చేరుకుంటున్న నేపథ్యంలో..ఇరాన్ ఉద్దేశాలపై నిఘావర్గాల అంచనాలు ఆందోళనను రేకెత్తిస్తున్నాయని సీఐఏ డైరెక్టర్ జాన్ రాట్‌క్లిఫ్ ట్రంప్‌తో సహా ఉన్నతాధికారులను హెచ్చరించారు. ఒప్పందం నేపథ్యంలో శుద్ధి చేసిన యురేనియం విషయంలో ఇరాన్ అధికారుల మధ్య చర్చలకు.. వారు మధ్యవర్తులకు చేరవేస్తున్న సమాచారానికి ఎక్కడా పొంతన లేదని తెలుస్తోందన్నారు. అమెరికా డిమాండ్ చేస్తున్నట్లు అణ్వాయుధాలు విడిచిపెట్టేందుకు ఇరాన్ సిద్ధంగా లేదని నిఘా వర్గాలు సూచిస్తున్నాయని తెలిపారు. రాట్‌క్లిఫ్‌తో పాటు విదేశాంగ మంత్రి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ లు కూడా అంతర్గత చర్చల్లో ఇదే ఆందోళనను వ్యక్తంచేయడం చర్చనీయాంశంగా మారింది. అయితే, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, పశ్చిమాసియా ప్రత్యేక రాయబారి స్టీవ్ విట్కాఫ్, ట్రంప్ అల్లుడు జారెడ్ కుష్నర్‌లు మాత్రం ఒప్పందానికి తమ మద్దతు తెలిపారు. కాగా, వైట్‌హౌస్ అధికారి ఒకరు ఈ వార్తలను ఖండించారు. శాంతి ఒప్పందంపై తుది నిర్ణయం తీసుకునే ముందు ట్రంప్ భిన్నాభిప్రాయాలు పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇరాన్ ఎప్పటికీ అణ్వాయుధాన్ని కలిగిఉండకూడదని, శుద్ధి చేసిన యురేనియంను వారి వద్ద ఉంచుకోకూడదు అన్న కీలక షరతులతో ఈ ఒప్పందం చాలా స్పష్టంగా ఉందన్నారు. ఈ విషయంపై సీఐఏ, విదేశాంగ శాఖ స్పందించేందుకు నిరాకరించాయి.

## యోగా మన జీవితంలో భాగం కావాలి

**కృష్ణా తీరంలో పెద్ద ఎత్తున యోగాంధ్ర**

**21న యోగా దినోత్సవ విజయం చేయాలన్న కలెక్టర్**



**విజయవాడ,జూన్16:** రాష్ట్ర వ్యాప్తంగా యోగాంధ్ర వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు అంతా కలిసి యోగాసనాలు వేస్తున్నారు. మంగళవారం ఉదయం కలెక్టర్ లక్ష్మీశ ఆధ్వర్యంలో బరమ్ పార్కులోని కృష్ణా నదీ తీరాన యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్, సోషల్ మీడియా ప్రతినిధులు, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 'హెల్తీ, వెల్తీ, హ్యాపీ ఆంధ్రప్రదేశ్' కోసం అందరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ యోగాను తమ జీవితంలో ఒక భాగంగా చేసుకోవాలని సూచించారు. శరీరాన్ని ఎంత ఆరోగ్యంగా ఉంచుకుంటే, మనం చేసే పనిలో అంతటి అంకితభావం ఉంటుందని తెలిపారు. వికసిత్ భారత్, విజన్ ఆంధ్రప్రదేశ్ 2047 వంటి లక్ష్యాలను సాధించాలంటే పౌరులందరూ ఆరోగ్యంగా ఉండటం అవసరమన్నారు. ఈ యోగాసనాలు సరళంగా ఉండి ప్రతి ఒక్కరూ సులభంగా ప్రాక్టీస్ చేసేలా ఉంటాయని కలెక్టర్ వెల్లడించారు. రోజుకు 45 నిమిషాల పాటు సమయం కేటాయిస్తే సరిపోతుందని తెలిపారు. జూన్ 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా విజయవాడ వీఎంసీ స్టేడియం, అంబేద్కర్ కళా వేదికలో రాష్ట్ర స్థాయి కార్యక్రమం ఉంటుందని.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. ప్రజలందరూ ఈ యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్యవంతమైన సమాజ స్థాపనకు సహకరించాలని కలెక్టర్ లక్ష్మీశ పిలుపునిచ్చారు. కృష్ణాజిల్లా పామర్రు మొవ్వ మండలం కూచిపూడిలో యోగాంధ్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ, పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, అధికార ప్రముఖులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కూచిపూడి కళాకారులు, విద్యార్థులతో కలిసి కలెక్టర్, ఎమ్మెల్యే సామూహిక యోగాసనాలు వేశారు. విద్యార్థుల యోగా విన్యాసాలు అందిరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా కలెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. ప్రజలందరూ యోగాపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని... అప్పుడే అనేక వ్యాధులకు దూరంగా ఉంటామన్నారు. యోగా సాధన ద్వారా కలిగే ప్రయోజనాలు అనేకమని, మానసిక చైతన్యం పెరుగుతుందని చెప్పారు. ముఖ్యంగా బాల్య దశ నుంచే యోగా అలవాటు చేసుకుంటే ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన కూచిపూడిలో యోగాంధ్ర వేడుకలు జరగడం సంతోషకరమని ఎమ్మెల్యే కుమార్ రాజా తెలిపారు. 76 ఏళ్ల వయసులో సీఎం చంద్రబాబు ఇంత చురుగ్గా ఉండడానికి కారణం... ఆయన దశాబ్దాలుగా యోగా సాధన చేయడమే అని చెప్పుకొచ్చారు. ప్రకృతి మనకు అందించిన గొప్ప వరం యోగా అని అన్నారు. యోగా చేద్దాం.... ఆరోగ్యంగా జీవిద్దాం అన్నది అందరి నినాదం కావాలని ఎమ్మెల్యే కుమార్ రాజా పేర్కొన్నారు.

## యుద్ధమేఘాలు తొలగడంతో ధరలకు మళ్లీ రెక్కలు

**క్రమంగా పెరుగుతున్న బంగారం ధరలు**

**న్యూఢిల్లీ,జూన్16:**అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన నేపథ్యంలో బంగారానికి మళ్లీ డిమాండ్ పెరుగుతోంది. ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టడంతో ద్రవ్యోల్బణం భయాలు తొలగిపోయాయి. దీంతో, వడ్డీ రేట్లను అమెరికా ఫెడరల్ రిజర్వ్ పెంచే అవకాశాలు తక్కువని ఇన్వెస్టర్లు భావిస్తున్నారు. తమ పెట్టుబడులను యూఎస్ ట్రెజరీ బాండ్‌ల నుంచి మరింత లాభదాయకమైన బంగారం వైపు మళ్లిస్తున్నారని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా బంగారం ధరలకు మళ్లీ రెక్కలొచ్చాయని అంటున్నారు.



గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, మంగళవారం ఉదయం 6.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,540గా ఉంది. 22 క్యారెట్ల పసిడి ధర రూ.1,38,910ల వద్ద కొనసాగుతోంది. ఏపీ, తెలంగాణలోని ప్రధాన ప్రాంతాల్లో ధరలు దాదాపుగా ఇదే స్థాయిలో ఉన్నాయి. నిన్న దేశంలో మేలిమి బంగారం ధర ఏకంగా రూ.2,450ల మేర పెరిగిన విషయం తెలిసిందే.

## రష్యాలో కుప్పకూలిన బాంబర్



**- శిక్షణ ఇస్తుండగా కూలినట్లు ప్రకటన**

**మాస్కో,జూన్16:** రష్యాకు చెందిన బాంబర్ విమానం (టియు-22ఎం3) కూలిపోయింది. సోమవారం సైబీరియాలోని ఇర్కుట్స్ ప్రాంతంలో శిక్షణనిస్తుండగా విమానం కూలిపోయిందని, ఆ ప్రాంతాన్ని దట్టమైన పొగ కమ్మేసిందని రక్షణ శాఖ తెలిపింది. నలుగురు సిబ్బంది సురక్షితంగా బయపడ్డారని పేర్కొంది. విమానం కూలిన దృశ్యాలు మీడియాలో వైరల్ గా మారాయి. అంగారా నది సమీపంలోని అటవీ ప్రాంతంలో విమానం కూలిపోతుండగా, దట్టమైన పొగ వెలువడుతున్న దృశ్యాలు కనిపించాయి. రష్యాకు చెందిన టియు-22ఎం3 బాంబర్ విమానం కూలిపోయిన తర్వాత, అందులోని నలుగురు సిబ్బంది బయటకు దూకారని అధికారులు తెలిపారు. విమానంలో ఎటువంటి యుద్ధ సామాగ్రి లేదని, దీంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు. కామెంకా గ్రామానికి సమీపంలో విమానం కూలిపోయిందని ఇర్కుట్స్క గవర్నర్ ఇగోర్ కో÷-జబెవ్ ధృవీకరించారు. ప్రమాద స్థలంలో చెలరేగిన మంటలను ఆర్పివేసేందుకు అగ్నిమాపక సిబ్బంది కృషి చేస్తున్నారని అన్నారు. ఇంజన్ వైఫల్యం కారణంగా ఈ ప్రమాదం జరిగి వుండవచ్చని ఆయన వెల్లడించారు. టియు-22ఎం3 అనేది ఒక ఆధునిక వెర్షన్, ఇది ఐఖ-22 క్రూయిజ్ క్షిపణులతో పాటు గాలి నుండి ప్రయోగించే హైపర్‌సోనిక్ కింజాల్ క్షిపణులను కూడా మోయగలదు.

మనమాటకి
జనంవార్త
TGTEL/25/A1132
ప్రతి అక్షరం.. జనం కోసం..

# కూకట్ పల్లిని మూడు ముక్కలు చేసి ప్రభుత్వం అభివృద్ధిని అడ్డుకుంది : ఎమ్మెల్యే కృష్ణారావు

- ఫతేనగర్ డివిజన్ ను సైతం మూడు ముక్కలు చేశారు
- ఆర్ యుబి నిర్మాణంలో ఇల్లు కోల్పోయేవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటా
- ఫత్తేనగర్ సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే కృష్ణారావు





**కూకట్ పల్లి, జూన్ 16,( జనం వార్త ):** కాంగ్రెస్ ప్రభుత్వం కూకట్ పల్లి నియోజకవర్గాన్ని మూడు ముక్కలు చేసి నియోజకవర్గ అభివృద్ధిని అడ్డుకున్నారని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఫతేనగర్ డివిజన్ పరిధిలో హరిజనవాడ బస్తీ కమ్యూనిటీ హాల్ లో అధికారులతో ఎమ్మెల్యే కృష్ణారావు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవర్గంలో పాటు ఫతేనగర్ డివిజన్ ను సైతం మూడు ముక్కలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివిజన్ మూడు ముక్కలు కావటం వల్ల సంక్షేమ ఫలాలు, అభివృద్ధి ఫలాలు కోసం ప్రజలు సర్కిల్ కార్యాలయాలకు వెళ్లాలంటే ఖర్చు తోపాటు సమయం వెచ్చించాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సమీక్ష సమావేశానికి ముందు ఎమ్మెల్యే అధికారులతో కలిసి దీన్ దయాల్ నగర్ లోని నాలా బ్రిడ్జి ఎత్తు నిర్మాణాన్ని పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రస్తుతం టెండర్ దశలో ఉన్నాయని వచ్చే నెలలో పనులు ప్రారంభిస్తామని అధికారులు ఎమ్మెల్యేకు తెలిపారు. రైల్వే బ్రిడ్జి పనులు నత్తనడకగా సాగుతున్నాయని తొందరగా నిర్మాణ పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఆర్ యు బి నిర్మాణంలో ఇల్లు కోల్పోయే వారికి డబుల్ బెడ్రూమ్ ఇల్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు పండాల సతీష్ గౌడ్, మహేశ్వరి శ్రీహరి, కొత్తటి రాములు, నాయకులు కంచి బిక్షపతి, సుదర్శన్ రెడ్డి, సంబంధిత అధికారులు, బి ఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మియాపూర్ మంగళ వారం మార్కెట్ ను యధావిధిగా నిర్వహించాలి

- ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి



**శేరిలింగంపల్లి,జూన్ 16(జనంవార్త)** మియాపూర్ డివిజన్ పరిధిలోని న్యూ కాలనీ శివాలయం వద్ద ప్రతి మంగళవారం నిర్వహించే మార్కెట్‌ను యధావిధిగా కొనసాగించాలని ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. మార్కెట్ స్ట్రీట్ వెండర్స్‌ను అడ్డుకున్న సిఆర్పీ ఎఫ్,స్థానిక పోలీసులు,మార్కెట్ ప్రాంతానికి ఎంపీ చేరుకుని సీఆర్పీఎఫ్ కేంద్ర అధికారులతో మాట్లాడి స్ట్రీట్ వెండర్స్ సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ మియాపూర్ డివిజన్, న్యూకాలనీ శివాలయం వద్ద ఉన్న గ్రౌండ్ లో గత 20 సంవత్సరాలుగా ప్రతి మంగళవారం కురాగాయలు, పండ్లు,చిన్న వ్యాపారాలతో బ్రతుకుతున్న స్ట్రీట్ వెండర్స్‌ల పొట్టకొడితే సహించే ప్రసక్తి లేదన్నారు. ప్రతి మంగళవారం చిరు వ్యాపారులు అక్కడే స్వచ్ఛందంగా మార్కెట్ జరుపుకునేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ వ్యాపారులు ఎంపీకి, రవి కుమార్ యాదవ్ కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ బి.ఎస్. ఎన్ కిషోర్ యాదవ్, మహేష్ యాదవ్, లక్ష్మణ్,గణేష్, పట్టాభిరామ్,పవన్, విజయేం దర్,శ్రీనివాస్, రాము,బసవ శివ, శ్రీనివాస్ యాదవ్, ప్రసాద్,మనోజ్ పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం



**హైదరాబాద్, జూన్ 16 :** హైదరాబాద్‌లోని మూసాపేట్ గూడ్స్ షెడ్ ప్రాంతంలో (మంగళవారం) భారీ అగ్ని ప్రమాదం జరిగింది. ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ చేసే గోదాంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. గోదాం మొత్తం దట్టమైన పొగతో కమ్ముకుపోగా, మంటలు భారీగా ఎగసిపడుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ అధికారులు, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీసుకురావడానికి ఫైర్ సిబ్బంది ప్రయత్నించారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ గోదాంలో ఎలక్ట్రానిక్ వాహనాలు నిల్వ ఉండటంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ప్రమాదానికి గల కారణాలపై అధికారులు ఆరా తీస్తున్నారు.అదుపులోకి మంటలు..కాసేపటి తర్వాత మంటలు పూర్తిగా అదుపులోకి వచ్చాయి. ఈ ప్రమాదంలో 60 ద్విచక్రవాహనాలు దగ్ధమయ్యాయి. ఈ ఘటన జరిగిన సమయంలో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. అయితే 8 నెలల నుంచి ఈ సర్వీస్ సెంటర్ గోదామును యాజమాన్యం మూసివేసింది.

## నిరంజన్ కోరిక తీర్చనున్న పవన్ కల్యాణ్ జనసేనాని వరంగల్ పర్యటన



**వరంగల్:** అభిమాని కోరిక తీర్చేందుకు జనసేన అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వరంగల్ వస్తున్నారు. హనుమకొండలో ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న నిరంజన్? అనే పిల్లాడిని జనసేనాని పరామర్శించనున్నారు. పవన్‌కల్యాణ్‌ను చూడాలనే తన చివరి కోరిక మేరకు అతని ఇంటికి వెళ్లనున్నారు. అనంతరం భద్రకాళి అమ్మవారిని దర్శించుకోనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్ దగ్గరికి వెళ్లాలనుకుంటున్నా. నాకు ఆరోగ్యం సహకరించడం లేదు. నా హెల్త్ కోసం, అలాగే మాకు ఇల్లు కోసం సాయం చేయమని అడుగుతాను – నిరంజన్, హనుమకొండఅసలు ఎవరీ నిరంజన్ : హనుమకొండకు చెందిన నిరంజన్ (16) ఎనిమిది సంవత్సరాల క్రితం వరకు సాధారణ బాలుడిలాగే ఉండేవాడు. అయితే, అతడికి డీఎండీ (డుషెన్ మస్కులర్ డిస్ట్రోఫీ) అనే ప్రాణాంతక జన్యు వ్యాధి సోకినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ వ్యాధి కారణంగా బాలుడిలో ఎదుగుదల పూర్తిగా లోపించింది. కండరాలు క్షీణించిపోవడంతో, కనీసం కాస్త గట్టిగా పట్టుకుంటేనే భరించలేని నొప్పితో నిరంజన్ విలవిలలాడిపోతున్నాడు. కుమారుడు పడుతున్న నరకయాతనను చూసి ఆ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. ప్రభుత్వ సాయం కోసం చూస్తున్న తల్లిదండ్రులు : ఆర్థిక ఇబ్బందుల్లోనూ అపురూపమైన ప్రేమను నిరంజన్‌పై తన కుటుంబం కురిపిస్తుంది. కుమారుడి వైద్య ఖర్చులు ఒకవైపు, నిత్యం చూసుకోవాల్సిన అవసరాలు మరోవైపు వారిని కుంగదీస్తున్నాయి. అయినప్పటికీ, ఆ తల్లిదండ్రులు ధైర్యం కోల్పోలేదు. ఆర్థిక నిస్సహాయ స్థితిలో ఉన్నా, తమ 16 ఏళ్ల కుమారుడిని ఒక చంటిబిడ్డలాగా కంటికి రెప్పలా కాపాడు కుంటూ వస్తున్నారు. ప్రస్తుతం వారు వైద్య ఖర్చుల భారాన్ని మోయలేక, ప్రభుత్వం, దాతల సాయం కోసం ఆశగా ఎదురుచూస్తున్నారు. రేవంత్ రెడ్డి, పవన్ కల్యాణ్‌ను కలవాలనుంది : ఇటీవల టీవీలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొన్న ఫుట్‌బాల్ మ్యాచ్‌ను చూసిన నిరంజన్ ఎంతో ఉద్వేగానికి లోనయ్యాడు. కదలలేని స్థితిలో ఉన్నప్పటికీ, తనకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, అలాగే ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌ను కలవాలని ఉందని తన మనసులోని కోరికను బయటపెట్టాడు. తన ఆరాధ్య నాయకులను ఒక్కసారైనా కలిసి మాట్లాడితే, తన బాధలు మర్చిపోతానని ఆ బాలుడు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాడు. నిరంజన్ కోసం వరంగల్‌కు పవన్ : నిరంజన్ కోరికను జనసేన నేతలు, పవన్ అభిమానులు ఆయనకు వివరించారు. ఈ విజ్ఞప్తిని మన్నించిన పవన్ కల్యాణ్ రేపు హనుమకొండ వచ్చి నిరంజన్‌ను పరామర్శిం చనున్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా ఎన్నికైన తరువాత పవన్ కల్యాణ్ వరంగల్ రావడం ఇదే తొలిసారి. జనసేనాని టూర్ నేపథ్యంలో ఆ పార్టీ నేతులు, కార్యకర్తలు భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. అటు పోలీస్ శాఖ కూడా అప్రమత్తమైంది. పర్యటనలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోనుంది.

## ప్రపంచ శాంతి పోరాట ఫలితమే అమెరికా సామ్రాజ్యవాద ఓటమి

- కేంద్ర విద్యామంత్రి రాజీనామా చేయాలి.
- ఎం సి పి ఐ యు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి



**శేరిలింగంపల్లి,జూన్ 16(జనం వార్త)** మియాపూర్ డివిజన్ పరిధిలోని ముజఫర్ అహమ్మద్ నగర్ తాండ్ర రామచంద్రయ్య స్మారక భవన్లో ఎం.సి.పి.ఐ.యు గ్రేటర్ హైదరాబాద్ కమిటీ సమావేశాన్ని అంగడి పుష్ప అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ముఖ్యఅతిథి గాదగోని రవి ఎంసిపిఐయు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి మాట్లాడుతూ అంతర్జాతీయంలో అమెరికా–ఇజ్రాయెల్ ఇరాన్‌పై చేసిన యుద్ధం అభాసుపాలైందన్నారు. యుద్ధ విరమణ ఒప్పందాన్ని ఎంసిపిఐయు స్వాగతించిందని తెలిపారు.మోదీ విధానాల వల్ల భారత్ సామ్రాజ్యవాద అనుకూల దేశంగా ముద్రపడింది.హిట్లర్, ముసోలినీలాగే యుద్ధోన్మాదులకు ముగింపు తప్పదు. బిజెపి నియంతృత్వం, ఫాసిజం వైపు నడుస్తుందన్నారు. సిబిఐ,ఈడి,ఎన్నికల కమిషన్ దుర్వినియోగం అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల రెండుసార్లు నీట్ పేపర్ లీక్ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వెంటనే కేంద్ర విద్యా మంత్రి వెంటనే రాజీనామా చేయాలి, లేదా ప్రధాని తొలగించాలని డిమాండ్ చేశారు. జైపూర్‌లో కాకురోచ్ జనతా పార్టీ నేత అభిజిత్‌పై మతోన్మాద మూక దాడిని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారంటీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తోంది. కాంట్రాక్టు విధానంతో లాభాపేక్ష పాలన సాగుతోంది. హైదరాబాద్‌ను తెలంగాణ సమాజానికి దూరం చేసే కుట్రలు జరుగుతున్నాయి. తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ,రానున్న కాలంలో ప్రజా వ్యతిరేక విధానాలపై పెద్ద ఎత్తున పోరాటాలకు ఎం సి పి ఐ యు శ్రేణులు సిద్ధం కావాలని గాదగోని రవి పిలుపునిచ్చారు.సమావేశం పాల్గొన్న నాయకులు వనం సుధాకర్,మైదంశెట్టి రమేష్,తుడుం అనిల్ కుమార్,కర్ర దానయ్య,తాండ్ర కళావతి,పి. బాగ్యమ్మ,పల్లె మురళి,యల్.రాజు, డి.మధుసూదన్, యం.వై.కుమార్ పాల్గొన్నారు.

## తెలంగాణలో ఆర్టీవో అధికారుల తనిఖీలు.. స్కూల్, కాలేజ్ బస్సులపై ఫోకస్



**హైదరాబాద్, జూన్ 16:** వేసవి సెలవుల అనంతరం తెలంగాణ వ్యాప్తంగా స్కూళ్లు, కాలేజీలు తెరుచుకున్నాయి. కొందరు విద్యార్థులు బస్సుల్లో స్కూళ్లు, కాలేజీలకు వెళ్తుంటారు. ఈ క్రమంలో ఆయా బస్సుల ఫిట్‌నెస్‌పై ఆర్టీవో అధికారులు దృష్టిసారించారు. (మంగళవారం) లంగర్ హౌస్ టిప్పుఖాన్ పూల్ వద్ద అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. స్కూల్, కాలేజ్ బస్సులను రంగారెడ్డి ఆర్టీవో బృందాలు క్షుణ్ణంగా పరిశీలించాయి. బస్సుల్లో ఫిట్‌నెస్ సర్టిఫికెట్, ఫైర్ సేఫ్టీ, ఫస్ట్ ఎయిడ్ బాక్సులపై అధికారులు ఆరా తీశారు.డ్రైవర్ల లైసెన్సులను మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు స్వయంగా పరిశీలించారు. 60 ఏళ్లు దాటిన డ్రైవర్లతో బస్సులు నడపించవద్దని విద్యాసం స్థలకు ఆర్టీవో ఆదేశాలు జారీ చేసింది. ఈరోజు ఉదయం 3 బృందాలతో ముమ్మరంగా తనిఖీలు చేశారు. సుమారు 60 బస్సులను తనిఖీ చేయగా. నిబంధనలు పాటించని 6 బస్సులపై చలాన్లు విధించారు. విద్యార్థుల భద్రతే ముఖ్యమని.. మరో వారం రోజుల పాటు తనిఖీలు కొనసాగుతాయని అవినాష్ చౌహాన్ స్పష్టం చేశారు.

## మిర్యాలగూడలో బైక్ దొంగలు ముగ్గురు అరెస్ట్




**హైదరాబాద్, జూన్ 16:** భారీ అక్రమ ఆస్తుల ఆరోపణల నేపథ్యంలో ల్యాండ్ అండ్ సర్వే మల్టీ జోన్ 2 డిప్యూటీ డైరెక్టర్ నరహరి నివాసంలో తనిఖీలు నిర్వహిస్తున్నామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు. మంగళవారం ఉదయం నుంచి చేపట్టిన ఈ సోదాల్లో కోటి నలభై లక్షల రూపాయిలు గుర్తించినట్లు తెలిపారు. అలాగే కేజీ బంగారాన్ని గుర్తించామన్నారు. ఇంత భారీ మొత్తంలో నగదు ఎందుకు ఉందనే అంశంపై నరహరిని ప్రశ్నిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.నరహరి నివాసంలో బ్యాంక్ డిపాజిట్లు (ఎఫ్‌డీ)లు కూడా దాదాపు రూ. కోటి వరకు ఉన్నాయని డీఎస్పీ శ్రీధర్ వివరించారు. నరహరి పేరు మీద రెండు బ్యాంక్ లాకర్లు కూడా గుర్తించామన్నారు. వీటిని తనిఖీ చేసేందుకు అనుమతి కోసం బ్యాంకుకు లేఖ రాశామన్నారు. రెండు మూడు రోజుల్లో ఆ లాకర్లు ఓపెన్ చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ లెక్కల ప్రకారం నరహరి నివాసంలో ఇప్పటి వరకు గుర్తించిన ఆస్తుల విలువ రూ. 5 కోట్లు ఉంటుందని పేర్కొన్నారు. బహిరంగ మార్కెట్లో ఈ ఆస్తులు విలువ రూ.100 కోట్లకు పైనే ఉంటుందని ఆయన వివరించారు.నరహరి నివాసంతోపాటు అతడి బంధువులు, కుటుంబ సభ్యుల ఇళ్లలో సోదాలు ఇంకా కొనసాగుతున్నాయని ఏసీబీ డీఎస్పీ చెప్పారు. సర్వే భవన్‌లోని నరహరి కార్యాలయంలో సోదాలు చేస్తున్నామన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టుబడులు పెట్టారా? లేదా? అనే విషయంపై నరహరిని విచారిస్తున్నామని తెలిపారు. ఈ రోజు సాయంత్రం సోదాలు పూర్తయిన తర్వాత నరహరిని అరెస్టు చేస్తామని ఏసీబీ డీఎస్పీ శ్రీధర్ వెల్లడించారు.

## 'కాంగ్రెస్ ప్రభుత్వంలో స్కీమ్‌లుండవు.. ఓన్లీ స్కామ్‌లే



**దేవరకొండ, జూన్ 16 :** కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రజల ప్రయోజనార్థం అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఉండవని, కేవలం స్వప్రయోజనం లక్ష్యంగా దోచుకోవడాన్నే పథకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెట్టుకున్నట్లు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొనసాగుతున్న పాలనను చూస్తుంటేనే తెలుస్తోందన్నారు. మంగళవారం దేవరకొండ పట్టణంలోని సాయి శివ ఫంక్షన్ హాల్‌లో ఎస్.ఐ.ఆర్‌పై బీఎల్ఏల శిక్షణ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒక్కటేనన్నారు. సర్ అనే కార్యక్రమంతో ఓట్లను తొలగించే కార్యక్రమం కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వం చేపడుతుందని విమర్శించారు. పశ్చిమబెంగాల్, బీహార్‌లో అలాగే జరిగిందని, దీంతో అక్కడ భారీ ఎత్తున ఓట్లను అక్రమంగా తొలగించారని ఆరోపించారు. అదే త్వరలో తెలంగాణ రాష్ట్రంలో సర్ అనే కార్యక్రమంలో ఓట్లను అక్రమంగా తొలగించే విధంగా చేస్తున్నారని అలా జరగకుండా ఉండేందుకు గ్రామాల్లో బీఎల్‌ఏలు ప్రతిరోజు ఓటర్లను పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా దోచుకుంటుందని హైడ్రా పేరుతో ఎన్నో ఇండ్లను కుల్చినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ సీఎం కావాలని తెలంగాణ ప్రజలు కోరుకుం టున్నారన్నారు. ప్రతి ఒక బీఆర్ఎస్ కార్యకర్త సైనికుడి వలె పనిచేసి మళ్లీ బీఆర్ఎస్‌ను అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి కావడం ఖాయంఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. లంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని, దీన్ని తెలంగాణ ప్రజలు గమనించాలని కోరారు. కేంద్రం నుండి నిధులు తీసుకురాని సీఎం రేవంత్ రెడ్డి దద్దమ్మ అన్నారు. పొద్దున్నే లేస్తే కేసీఆర్‌ను తిట్టడమే తప్ప వేరే పని లేదన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో మళ్లీ కేసిఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమన్నారు. మనమంతా కేసీఆర్ తయారు చేసిన సైనికులం కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైనికుల వలె తెలంగాణ ప్రజలు కోరుకుం టున్నారన్నారు. పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, చింతల వెంకటేశ్ రెడ్డి, బిల్య నాయక్, కిషన్ నాయక్, రమేశ్ నాయక్, సర్వయ్య, టీవీఎన్ రెడ్డీ, రవి కుమార్, ఆంజనేయులు, శంకర్ నాయక్, శ్రీనివాస్ గౌడ్, వెంకట్ రెడ్డి, వల్లభ్ రెడ్డి, వెంకటేశ్ రావు, రూప్లే నాయక్, మధు, మురళి, అంజి గౌడ్, రవి, శివ, చిరంజీవి, గోపాల్, మోహన్, నాయక్, రాజు పాల్గొన్నారు.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# ముసాపేట్ లో
# భారీ అగ్ని ప్రమాదం

- గూడ్స్ షెడ్ రోడ్ లోని వాహనాల గోడౌన్ అగ్ని ప్రమాదం
- 70 ఎలక్ట్రికల్ ద్వి చక్ర వాహనాలు దగ్ధం
- నాలుగు ఫైర్ ఇంజన్ల తో అదుపులోకి తీసుకు వచ్చిన మంటలు
- గోడౌన్ లో ఎవరు లేకపోవడంతో తప్పిన ప్రాణాపాయం
- సంఘన స్థలాన్ని పరిశీలించిన జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి





**కూకట్ పల్లి, జూన్ 16,( జనం వార్త )** మూసాపేట్ గూడ్స్ షెడ్ రోడ్డులోని ఓ ఎలక్ట్రికల్ టు వీలర్స్ గోడౌన్ లో మంగళవారం మధ్యాహ్నం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. స్థానికులు, అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం మధ్యాహ్నం సుమారు మూడు గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనాల గోడౌన్ నుండి పెద్ద ఎత్తున మంటలు ఎగిసి పడుతున్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది ప్రమాద స్థలానికి సమీపంలోని నాలుగు ఫైర్ స్టేషన్లకు సమాచారం అందించారు. దీంతో అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. నాలుగు ఫైర్ ఇంజన్లను సంఘటన స్థలానికి తరలించి మంటలు పక్క గోదాములకు వ్యాపించకుండా సిబ్బంది నిరోధించారు. విషయం తెలుసుకున్న జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి జయకృష్ణ అగ్ని ప్రమాదం జరిగిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ అగ్ని ప్రమాదం సంభవించిందని సమాచారం అందుకున్న వెంటనే సంఘటన స్థలానికి సమీపంలోని నాలుగు ఫైర్ స్టేషన్లను అప్రమత్తం చేసి నాలుగు ఫైర్ ఇంజన్ల ద్వారా మంటలను అదుపులోకి తీసుకువచ్చునట్లు తెలిపారు . అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో మంటలు పక్కనే ఉన్న గోడౌన్ లలోకి మంటలు వ్యాపించకుండా నిరోధించారన్నారు. ప్రమాదం సంభవించిన సమయంలో గోడౌన్ లో ఎవరు లేకపోవడం వల్ల ప్రాణాపాయం తప్పిందన్నారు. గోడౌన్ నిర్వాహకులు లేకపోవడంతో ప్రమాదానికి గల కారణాన్ని గుర్తించలేకపోతున్నామని,ఆస్తి నష్టాన్ని కూడా అంచనా వేయలేకపోతున్నామని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు పోలీస్ అధికారులు తెలిపారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ప్రమాదంలో సుమారు 70 ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలు అగ్నికి ఆహుతాయన్నారు. అగ్నిమాపక శాఖ అధికారుల అనుమతులు లేకుండా గోడౌన్ నిర్వహిస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చుట్టుముట్టు పరిశ్రమల గోడౌన్ ల ఉండడంతో నిత్యం ఎలాంటి అగ్ని ప్రమాదాలు సంభవిస్తాయోనని బిక్కు బిక్కు మంటూ కాలం వెల్లదిస్తున్నామని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తున్న గోడౌన్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.





మనవాణికి
TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..

# రాహుల్ గాంధీ ఒక పెద్ద జోక్- రాజకీయ పరిణతి లేని లీడర్



**న్యూ ఢిల్లీ :**లోక్‌సభలో విపక్షనేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై డీఎంకే మండిపడింది. రాహుల్‌ను ఒక పెద్ద జోక్ అంటూ వెక్కిరి ంచింది. కాంగ్రెస్ రాజకీయ మనుగడ కోసం పోరాడుతున్నప్పుడు తాము ఆ పార్టీని భుజాలపై మోశామని పేర్కొంది. కానీ ఒక కొత్త మెరిసే బొమ్మను (విజయ్‌ను ఉద్దేశించి) చూడగానే కాం గ్రెస్ పడవ నుంచి దూకేసిందని మండిపడింది. ఈ మేరకు డీఎంకే ఐటీ విభాగం హస్తం పార్టీపై విమర్శలు గుప్పిస్తూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది.'విపక్షాల చీలికకు రాహులే కారణం' మరోవైపు, ప్రతిపక్షాల ఐక్యతను రాహుల్ బలహీనపరుస్తున్నారని డీఎంకే పత్రిక మురసోలి ఆరోపించింది. ఇండియా బ్లాక్ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను తప్పుపట్టింది. ప్రతిపక్ష పార్టీల మధ్య చీలికలకు కాంగ్రెస్ నాయకుడే స్వయంగా కారణమయ్యారని విమర్శించింది. అయితే ఇండియా కూటమిలోని ఇతర ప్రతిపక్ష పార్టీలు లేవనెత్తిన అంశాలకు తాము మద్దతు కొనసాగిస్తామని స్పష్టం చేసింది. రాహుల్ గాంధీ ప్రతిపక్షాల ఐక్యత గురించి బోధిస్తూనే, దానిని బలహీనపరుస్తున్నారని మండిపడింది. ఈ మేరకు డీఎంకే పత్రిక మురసోలిలో సోమవారం ప్రచురితమైన సంపాదకీయంలో పేర్కొంది.'రాహుల్ విపక్షాల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారు.తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు- 2026లో డీఎంకేతో కలిసి కాంగ్రెస్ పోటీ చేసింది. ఈ క్రమంలో ఐదు అసెంబ్లీ సీట్లను హస్తం పార్టీ గెలుచుకుంది. ఆ తర్వాత డీఎంకే కూటమికి కటీఫ్ చెప్పి విజయ్ నేతృత్వంలోని టీవీకే ప్రభుత్వంలో సంకీర్ణ భాగస్వామిగా చేరింది. దీంతో కాంగ్రెస్, డీఎంకే మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. ఇటీవలే జరిగిన ఇండియా కూటమి సమావేశంలోనూ డీఎంకే పాల్గొనలేదు. తాజాగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌పై డీఎంకే తన పత్రిక మురసోలి సంపాదకీయంలో విరుచుకుపడింది. రాహుల్ గాంధీ విపక్ష పార్టీల ఐక్యత గురించి ఉపన్యాసాలు ఇస్తున్నారని, కానీ వివిధ రాష్ట్రాల్లో ఆ ఐక్యతను ఎవరు బలహీనపరిచారు? అని ఎద్దేవా చేసింది. కేరళలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారం సమయంలో కేరళ అప్పటి సీఎం పినరయి విజయన్‌కు బీజేపీతో రహస్య అవగాహన ఉందని రాహుల్ ఆరోపించారని ప్రస్తావించింది. ఈ ఆరోపణలపై కమ్యూనిస్టు నాయకులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారని గుర్తుచేసింది. ఇటువంటి విమర్శల దాడులు బీజేపీని ఎదుర్కోవడం కంటే కాంగ్రెస్ తన మిత్రపక్షాలను లక్ష్యంగా చేసుకోవడానికే ఎక్కువ ఆసక్తి చూపుతోందా? అని వామపక్ష నాయకులు ప్రశ్నించేలా చేశాయని ఆరోపించింది.బీజేపీని సవాలు చేసేందుకు ఇండియా బ్లాక్‌లోని పార్టీలు మెరుగైన స్థితిలో ఉన్నప్పటికీ, వివిధ రాష్ట్రాల్లో అధికారంలోకి వస్తున్న ఆ పార్టీల ప్రయోజనాలకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పదేపదే పనిచేశాయని కూడా మురసోలి తన సంపాదకీ యంలో ఆరోపించింది. ప్రభుత్వాలు ఏర్పాటు చేసే తమ అవకాశాలను దెబ్బతీస్తోందని కూటమి భాగస్వాములే ఆరోపించినప్పుడు, కాంగ్రెస్ ఇప్పుడు ప్రతిపక్షాల ఐక్యత గురించి ఎలా మాట్లాడగలదని ప్రశ్నించింది. ఇండియా కూటమి సమావేశంలో వామపక్షాలు, సమాజ్‌వాదీ పార్టీ సహా పలు ఇండియా బ్లాక్ భాగస్వామ్య పార్టీలు కాంగ్రెస్‌ను విమర్శించాయని పేర్కొంది. రాహుల్ గాంధీ రాజకీయ వైఖరి ప్రతిపక్ష కూటమిలో పదేపదే ఘర్షణలకు దారితీసిందని వాదించింది. 'డీఎంకేకు కాంగ్రెస్ ద్రోహం చేసిందితమిళ నాడు అసెంబ్లీ ఎన్నికల్లో కూటమిగా పోటీ చేసి సీట్లు గెలిచినప్పటికీ కాంగ్రెస్ డీఎంకేకు ద్రోహం చేసిందని మురసోలి తన సంపాదకీయంలో పేర్కొంది. టీవీకే నేతృత్వంలోని ప్రభుత్వంలో చేరాలన్న కాంగ్రెస్ ఎమ్మెల్యేల నిర్ణయం ఆ పార్టీ అధినాయకత్వం ఆమోదంతోనే జరిగిందని ఆరోపించింది. ప్రతిపక్ష పార్టీలు బీజేపీ కంటే ఎక్కువగా కాంగ్రెస్‌పైనే విమర్శలు గుప్పిస్తున్నాయని ఎద్దేవా చేసింది. ఇండియా కూటమిలో పెరుగుతున్న ఘర్షణకు రాహుల్ గాంధీ రాజకీయ అపరిపక్వత, స్థిరత్వం లేకపోవడమే కారణమని ఆరోపించింది. విపక్ష కూటమిలో అమృతానికి బదులుగా విషం చిలకడానికి ఎవరు బాధ్యులు అని ప్రశ్నించింది. కూటమిలో ఉన్న ప్రస్తుత సమస్యలలో చాలా వరకు కాంగ్రెస్ వల్లేనని పేర్కొంది.స్పందించిన కాంగ్రెస్- ఏమందంటే?అయితే మురసోలి సంపాదకీయంలో కాంగ్రెస్, ఆ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీపై ఆరోపణలను హస్తం పార్టీ అనుగుణంగానే తమ పార్టీ వ్యవహరించిందని పేర్కొన్నాయి. కాంగ్రెస్ తమిళనాడు ప్రజల తీర్పును గౌరవించిందని వెల్లడించాయి. తమ -ర్టీ డీఎంకేను గానీ, ఇండియా కూటమిని బలహీనపరిచిందన్న ఆరోపణలను తోసిపుచ్చాయి.

# నీట్ రీ-ఎగ్జామ్‌కు ఇంత భద్రత ఎందుకు



**న్యూ ఢిల్లీ :**నీట్-యూజీ రీ-ఎగ్జామినేషన్ కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న భారీ భద్రతా ఏర్పాట్లపై తమిళనాడు బీజేపీ మాజీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ప్రశ్నలు లేవనెత్తారు. ఇటీవల జరిగిన పేపర్ లీక్ వివాదం నేపథ్యంలో రీ-ఎగ్జామ్ నిర్వహించేందుకు అధికారులు కఠిన చర్యలు చేపడుతున్నారు. అయితే ఒక పరీక్ష నిర్వహణ కోసం అంత పటిష్ఠ భద్రత ఎందుకని అన్నామలై ప్రశ్నించారు 'ఐఏఎఫ్ విమానాలతో కూడిన సీఆర్పీఎఫ్, సీఐఎస్ఎఫ్ భద్రత.. ఏఐ నిఘాతో కూడిన సీసీటీవీల పర్యవేక్షణ.. ప్రవేశానికి ముందు బయోమెట్రిక్, ఫేస్ ఐడీ.. పలు అంచెల తనిఖీలు.. ప్రధానమంత్రి కార్యాలయం నుంచి ప్రత్యక్ష పర్యవేక్షణ.. అవును, మీరు చదివింది నిజమే.. ఇవి ఉన్నత-స్థాయి, రహస్య, సైనిక-శ్రేణి సాఫ్ట్‌వేర్‌ను కొనుగోలు చేయడానికి చేసిన ఏర్పాట్లు కావు. ఇవి జూన్ 21, 2026న జరగనున్న నీట్ రీటెస్ట్ కోసం విద్యా మంత్రిత్వ శాఖ చేసిన ఏర్పాట్లు' అని ట్వీట్ చేశారు 'లీకేజీలను అరికట్టడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు .. ఇది మన పరీక్షా వ్యవస్థ మొత్తం ఉద్దేశ్యాన్ని, పరీక్ష ని తగ్గించాలనే ఎన్ఈపీ 2020 లక్ష్యాన్ని నీరుగారుస్తోంది. కేంద్రం తీసుకున్న ఈ చర్యలు సమస్యను పరిష్కరించకపోగా, మరిన్ని ఇబ్బందులు సృష్టించవచ్చు' అన్నామలై పేర్కొన్నారు.

# భవానీపూర్ ఫలితాలపై హైకోర్టులో మమతాబెనర్జీ పిటిషన్



**కోల్‌కతా:** తృణమూల్ కాంగ్రెస్‌లో తలెత్తిన సంక్షోభం ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్న తరుణంలో భవానీ పూర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఆ పార్టీ అధినేత్రి, మాజీ ముఖ్యమంత్రి మమతాబెనర్జీ మంగళవారంనా డు సవాలు చేశారు. కోల్‌కతా హైకోర్టులో ఈమేరకు పిటిషన్ దాఖలు చేశారు. టీఎంసీ ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి చవిచూసిన అనంతరం మమతాబెనర్జీ హైకోర్టును ఆశ్రయించడం ఇది రెండోసారి. భవానీపూర్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఇటీవల పోటీ చేసిన మమతా బెనర్జీ అక్కడి నుంచి ఓటమి పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి సువేందు అధికారి చేతిలో 15,105 ఓట్ల తేడాతో ఓడిపోయారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మే 4న ప్రకటించారు. బీజేపీ భారీ విజయం సాధించడంతో సువేందు అధికారి కొత్త ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు.

# భారత్-రష్యా అణు సహకారానికి మరో ముందడుగు



**న్యూ ఢిల్లీ :** దేశంలోని అతిపెద్ద ఇంధన ప్రాజెక్టుల్లో ఒకటైన తమిళనాడులోని కూడంకుళం అణు విద్యుత్ ప్రాజెక్టు (కేకేఎన్‌పీపీ)లో మరో ముందడుగు పడింది. కూడంకుళం ప్రాజెక్టు యూనిట్-5 రియాక్టర్ భవనంలో రియాక్టర్ ప్రెషర్ వెసెల్ (ఆర్‌పీవీ)ను విజయవంతంగా ఏర్పాటు చేసినట్లు న్యూక్లియర్ పవర్ కార్పొ రేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌పీసీఐఎల్) ప్రకటించింది. ఈ విజయంతో యూనిట్-5 నిర్మాణ పనులు మరింత కీలక దశలోకి ప్రవేశి ంచాయి. ఇది భారత్-రష్యా అణు సహకారానికి నిదర్శనంగా నిలిచింది.ఇటీవల అణుశక్తి నియంత్రణ మండలి (ఏఈఆర్‌బీ) యూనిట్-5, యూనిట్-6ల్లో ప్రధాన పరికరాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చింది. దీంతో కీలక అణు పరికరాల అమరిక ప్రారంభమైంది. ఈ అనుమతుల అనంతరం రియాక్టర్ ప్రెజర్ వెసెల్ ఏర్పాటు విజయవంతంగా పూర్తికావడం ప్రాజెక్టు పురోగతిలో ముఖ్యమైన అడుగు. సుమారు 320 టన్నుల బరువున్న రియాక్టర్ ప్రెజర్ వెసెల్‌ను అణు విద్యుత్ కేంద్రానికి గుండెకాయగా భావిస్తారు. ఇందులోనే అణు విచ్ఛిత్తి ప్రక్రియ జరిగే రియాక్టర్ కోర్ ఉంటుంది. అణుశక్తి ఉత్పత్తి మొత్తం ఈ వ్యవస్థ చుట్టూనే తిరుగుతుంది. అందుకే దీని ఏర్పాటు ప్రాజెక్టు నిర్మాణంలో అత్యంత కీలక ఘట్టంగా పరిగణిస్తుంది.అత్యాధునిక సాంకేతికతతో అమరికఈ భారీ పరికరాన్ని ప్రత్యేక హెవీ-లిఫ్ట్ క్రేన్ల సహాయంతో అమర్చినట్లు ఎన్‌పీసీఐఎల్ తెలిపింది. కచ్చితమైన ప్రణాళిక, ఇంజినీరింగ్ నైపుణ్యం, నాణ్యత ప్రమాణాలు, కఠిన భద్రతా నిబంధనలను పాటిస్తూ ఈ ప్రక్రియ పూర్తి చేసినట్లు వెల్లడించింది. ఈ ఏర్పాటుతో పాటు అణు విద్యుత్ కేంద్రంలోని 'న్యూక్లియర్ స్టీమ్ అమరిక కూడా ప్రారంభమవుతుందని సంస్థ పేర్కొంది. దీంతో యూనిట్-5 నిర్మాణం మరింత వేగం అందుకోనుంది. 6వేల మెగావాట్ల సామర్థ్యం వైపుకూడంకుళం ప్రాజెక్టులో ఇప్పటికే యూనిట్-1, యూనిట్-2 పూర్తి సామర్థ్యంతో విద్యుత్ ఉత్పత్తి చేస్తున్నాయి. ఈ రెండు యూనిట్లు కలిపి ఇప్పటివరకు దాదాపు 130 బిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఉత్పత్తి చేశాయి. దీంతో సుమారు 112 మిలియన్ టన్నుల కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను తగ్గించగలిగినట్లు ఎన్‌పీసీఐఎల్ వెల్లడించింది. ప్రస్తుతం యూనిట్-3, 4, 5, 6 నిర్మాణ పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయి. ఈ నాలుగు యూనిట్లు కూడా పూర్తయితే కూడంకుళం అణు విద్యుత్ కేంద్రం మొత్తం 6,000 మెగావాట్ల స్థాపిత సామర్థ్యాన్ని సాధించనుంది. దీంతో ఇది దేశంలోనే అతిపెద్ద అణు విద్యుత్ కేంద్రాల్లో ఒకటిగా అవతరించనుంది. ఇదిలా ఉండగా ప్రభుత్వం 2047 నాటికి భారత అణు విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని 100 గిగావాట్లకు పెంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఈ లక్ష్య సాధనలో కూడంకుళం అణు విద్యుత్ ప్రాజెక్టు అత్యంత కీలక పాత్ర పోషించనుంది.భారత్-రష్యా భాగస్వామ్యానికి నిదర్శనంఈ ప్రాజెక్టు భారత్-రష్యా అణుశక్తి సహకారానికి ప్రతీకగా నిలుస్తోంది. కూడంకుళం ప్రాజెక్టు నిర్మాణంలో రష్యాకు చెందిన అటమ్‌స్ట్రోయ్‌ఎక్స్‌పోర్ట్ (ఏఎస్ఈ) సంస్థ కీలక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. ఈ విజయానికి ఎన్‌పీసీఐఎల్, ఏఎస్ఈ సంస్థల మధ్య ఉన్న సమన్వయం, సాంకేతిక సహకారమే కారణమని సంస్థ పేర్కొంది.ఇటీవల సెయింట్ పీటర్స్‌బర్గ్ అంతర్జాతీయ ఆర్థిక సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ కూడా కూడంకుళం ప్రాజెక్టును ప్రస్తావించారు. ఇంధన రంగంలో భారత్-రష్యా భాగస్వామ్యం మరింత బలోపేతమవుతోందని, ముఖ్యంగా అణు ఇంధన రంగంలో కుడంకుళం ప్రాజెక్టు సహకారానికి ప్రతీకగా నిలుస్తోందని పేర్కొన్నారు. అంతకుముందు విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ సైతం రష్యా భారతదేశానికి పౌర అణుశక్తి రంగంలో అత్యంత ముఖ్యమైన భాగస్వామి అని, కూడంకుళం ప్రాజెక్టు ఆ సహకారానికి అద్భుత ఉదాహరణ అని వ్యాఖ్యానించారు.

# మమత వర్గంతో చర్చించాకే టీఎంసీ రెబల్ ఎంపీల విలీనంపై స్పీకర్ నిర్ణయం!



**న్యూ ఢిల్లీ :** టీఎంసీ పార్టీ రెబల్ ఎంపీలు తాము నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో (ఎన్‌సీపీఐ) విలీనమయ్యామని, తమకు లోక్‌సభలో ప్రత్యే కంగా సీట్లు కేటాయించాలని స్పీకర్ ఓం బిర్లాను కోరిన నేపథ్యంలో ఆయన నిర్ణయంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. తిరుగుబాటు చేసిన 20 మంది తృణమూల్ కాంగ్రెస్ ఎంపీల స్థితిగతులను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా పరి శీలిస్తున్నారని, రెండు వర్గాల వాదనలు విన్న తర్వాతే నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే లోక్‌సభ స్పీకర్ కార్యాలయం మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ఎంపీల బృందానికి అధికారిక సమావేశం కోసం ఆహ్వానిస్తూ ఈ-మెయిల్ పంపి ందని స్పష్టం చేశాయి. తిరుగుబాటు వర్గం కోరిన విలీన అభ్యర్థనపై, పార్టీ అధికారిక నాయకత్వంతో చర్చించిన తర్వాతే స్పీకర్ నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని వెల్లడించాయి. కాగా, టీఎంసీ లోక్‌సభ సభ్యుల బృందంలో అధికారికంగా చీలిక ఏర్పడిన నేపథ్యంలో ఈ పరిణామం జరిగింది.పదవుల కోసం టీఎంసీ రెబల్ ఎంపీలు కొట్లాడుకుంటున్నారు : కీర్తి ఆజాద్నేషనలిస్ట్ సిటిజెన్స్ పార్టీ ఆఫ్ ఇండియాలో విలీనమయ్యామని ఇటీవలే తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు ప్రకటించారు. తమకు ప్రత్యేక సీట్లు కేటాయించాలని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను కలిసి విజ్ఞప్తి చేశారు. తమకు తృణమూల్ మొత్తం ఎంపీల్లో 2/3వంతుకు మించి మెజారిటీ ఉందన్నారు. అందుకే ముందడుగు వేస్తున్నామని, ప్రధాని మోదీ నాయకత్వంలోని ఎన్‌డీఏతో కలిసి దేశం కోసం పని చేస్తామని వివరించారు. ఈ పరిణామంపై టీఎంసీ ఎంపీ కీర్తి ఆజాద్ స్పందించారు. ఈ చర్యను తప్పుదోవ పట్టించేది, అప్రజాస్వామికమని మండిపడ్డారు. టీఎంసీ పార్టీ పూర్తిగా మమతా బెనర్జీ నాయకత్వంలోనే ఉందని స్పష్టం చేశారు. పార్లమెంటరీ స్థాయిలో అసలు ఉనికి లేని పార్టీలో టీఎంసీ రెబల్ ఎంపీలు ఎలా విలీనం అవుతారు? అని ప్రశ్నించారు. పదవుల కోసం రెబల్ ఎంపీలు తమలో తాము కొట్లాడుకుంటున్నారని ఆరోపించారు.'మమతదే టీఎంసీ పార్టీ'"నిజమైన తృణమూల్ కాంగ్రెస్ పార్టీ మమతా బెనర్జీదే. టీఎంసీ మమతదేనని లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు రాసిన లేఖలో స్పష్టంగా పేర్కొన్నాం. 20 మంది తిరుగుబాటు టీఎంసీ ఎంపీలు స్పీకర్‌కు ఇచ్చిన లేఖ తప్పుదోవ పట్టించేలా ఉంది. తిరుగుబాటు ఎంపీల బృందం వ్యక్తిగత ప్రయోజనాల కోసం పనిచేస్తోంది. ఇప్పటికే వారిలో అంతర్గత విభేదాలు తలెత్తాయి. ఎవరు మంత్రి కావాలనే విషయంలో ఆ ద్రోహుల (తిరుగుబాటు టీఎంసీ ఎంపీలనుద్దేశించి) మధ్య వివాదం నెలకొంది. రెబల్ ఎంపీలు విలీనం అయిన పార్టీ(నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా)కి పార్లమెంట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేదు, అది గుర్తింపు లేని, రిజిస్టర్ కాని పార్టీ. దానికి ఎలాంటి ఉనికి లేదు. ఆ పార్టీలో తిరుగుబాటు టీఎంసీ ఎంపీల విలీనం ప్రజాస్వామ్యబద్ధం కాదు. " అని కీర్తి ఆజాద్ తెలిపారు.వార్తల్లో నిలిచిన నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియాఏమాత్రం పేరు ప్రఖ్యాతులు లేని నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ ఒక్కసారిగా వార్తల్లో నిలిచింది. అందుకు ప్రధాన కారణం తృణమూల్ కాంగ్రెస్ పార్టీ నుంచి 20 మంది తిరుగుబాటు ఎంపీలు అందులో విలీనం కావాలని నిర్ణయించుకోవడమే. ఈ పార్టీకి ఎంపీ, ఎమ్మెల్యేలు గానీ లేరు. కాగా, 2023లో జరిగిన త్రిపుర శాసనసభ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో నేషనలిస్ట్ సిటిజన్స్ పార్టీ ఆఫ్ ఇండియా బరిలోకి దిగింది. పార్టీ ఫిరాయింపులు చేసే వారిని తిరస్కరించాలన్న నినాదంతో ఆ పార్టీ ఎన్నికల ప్రచారం చేసింది. పోటీ చేసిన మూడు స్థానాల్లో ఆ పార్టీ అభ్యర్థులకు నోటా కంటే తక్కువ ఓట్లు రావడం గమనార్హం.

## ఆధార్ కార్డు దుర్వినియోగంపై పిటిషన్..




**న్యూ ఢిల్లీ :** ఆధార్ కార్డుల దుర్వినియోగంపై దాఖలైన ఒక పిటిషన్‌పై సుప్రీం కోర్టు తాజాగా విచారణ చేపట్టింది. ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్‌గా పరిగణించాలంటూ దాఖలైన పిటిషన్‌పై స్పందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. అశ్విని కుమార్ అనే న్యాయవాది ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఆధార్ కార్డు కేవలం ఐడీ ప్రూఫ్‌గా మాత్రమే వినియోగమయ్యేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, ఎన్నికల సంఘానికి మార్గదర్శకాలు జారీ చేయాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని అభ్యర్థించారు. పౌరసత్వం, స్థానికత, నివాస ధ్రువీకరణ పత్రంగా ఆధార్ వినియోగం కాకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఉండాలని అభ్యర్థించారు. కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్ దరఖాస్తులో డేట్ ఆఫ్ బర్త్‌కు ధ్రువీకరణగా ఆధార్ వినియోగం ఆధార్ చట్టంలోని సెక్షన్ 9 ప్రకారం చెల్లదని అన్నారు.ఆధార్ కార్డు పౌరసత్వానికి ప్రూఫ్ కాదని స్పష్టమైన మార్గదర్శకాలు ఉప్పటికీ దుర్వినియోగం అవుతోందని అన్నారు. వయసు ధ్రువీకరణ, పౌరసత్వం, స్థానికత, స్కూలు అడ్మిషన్లు, ఆస్తుల కొనుగోళ్లు, బర్త్ సర్టిఫికేట్‌కు దరఖాస్తు వంటి సందర్భాల్లో ఆధార్ దుర్వినియోగం అవుతోందని ఆరోపించారు. దీనికి తోడుకు కొత్త ఓటర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫార్మ్-6లో కూడా పుట్టిన రోజు ధ్రువీకరణ, నివాసధ్రువీకరణ పత్రంగా దుర్వినియోగం అవుతోందని అన్నారు. కాబట్టి, ఆధార్‌ను కేవలం ఐడీ ప్రూఫ్ గా పేర్కొంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదేశాలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలంటూ సుప్రీం కోర్టును ఆశ్రయించారు.

# అణ్వాయుధాలు వదులుకునేందుకు ఇరాన్ అంగీకరించింది

**న్యూయార్క్:** అమెరికా, ఇరాన్ మధ్య శాంతి ఒప్పందం కుదిరిన విషయం తెలిసిందే. అయితే అణ్వాయుధాలను కలిగి ఉండబోమని ఇరాన్ అంగీకరించినట్లు సోమవారం డోనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఇక తమ శాంతి ఒప్పందంలో భాగంగా ఇరాన్‌కు 300 మిలియన్ల డాలర్ల ఇవ్వనున్నట్లు వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ట్రంప్ తన ట్రుత్ సోషల్‌లో స్పందించారు. ఇరాన్‌తో కుదిరే డీల్‌లో.. అణ్వస్త్రాలను డెవలప్ చేయబోమని ఆ దేశం అంగీకరించనున్నట్లు ట్రంప్ చెప్పారు. ఇరాన్, అమెరికా మధ్య ఎంవోయూ కుదిరినట్లు వార్తలు వెలుబడుతున్న విషయం తెలిసిందే. జెనీవాలో శుక్రవారం అధికారికంగా రెండు దేశాల మధ్య సంతకాలు జరిగే అవకాశం ఉన్నది.అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మొదటి రోజు నుంచి స్పష్టంగా ఉన్నారని, ఇరాన్ వద్ద అణ్వాయుధం ఉండబోదని ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఓ వీడియో సందేశంలో పేర్కొన్నారు. అణ్వాయుధ సేకరణ కోసం ఇరాన్‌కు అనుమతి ఇవ్వబోమని ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నెతన్యహూ కూడా స్పష్టం చేశారు.

# కేరళలో షిగెల్లా కలకలం- నెలరోజుల్లో 70 కేసులు



**కేరళ:** షిగెల్లా వ్యాధి వ్యాప్తి ఆందోళన కలిగిస్తోంది. జూన్ నెలలోనే 70 కేసులు నమోదవగా, మొత్తం మరణాల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో వైరల్, నీటి ద్వారా వ్యాపించే వ్యాధులను నియంత్రించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిపుణులతో కూడిన హైపవర్ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ విషయాన్ని రాష్ట్ర ఆరోగ్య మంత్రి కె. మురళీధరన్ మంగళవారం వెల్లడించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటివరకు రాష్ట్రంలో మొత్తం 146 షిగెల్లా కేసులు నమోదయ్యాయి. వీటిలో ఒక మరణం మార్చిలో సంభవించగా, మిగిలిన నాలుగు మరణాలు జూన్ నెలలో చోటుచేసుకున్నాయి. ఇటీవల కేసులు ఒక్కసారిగా పెరగడం ఆందోళన కలిగిస్తోందన్నారు. షిగెల్లా వ్యాప్తితో పాటు నిపా వైరస్ ముప్పును కూడా ఎదుర్కొనేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) కన్సల్టెంట్ డాక్టర్ ఎస్.ఎస్. లాల్ అధ్యక్షతన హైపవర్ కమిటీని ఏర్పాటు చేశామని చెప్పారు. ఈ కమిటీ ప్రతి వారం సమావేశమై పరిస్థితిని సమీక్షించి, అధికారులకు తగిన సూచనలు అందిస్తుందని వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి అంటువ్యాధులను శాశ్వతంగా నివారించే మార్గాలపై కూడా ఈ కమిటీ అధ్యయనం చేయనుందని తెలిపారు. నిపా వైరస్ పరిస్థితిపై స్పందించిన మంత్రి, ప్రస్తుతం ఒకరికి మాత్రమే పాజిటివ్ నిర్ధరణ అయిందన్నారు. అనుమానితుల నుంచి సేకరించిన 38కుపైగా నమూనాల్లో మిగిలినవన్నీ నెగెటివ్ వచ్చాయని చెప్పారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్న వ్యక్తి వెంటిలేటర్‌పై ఉన్నారని తెలిపారు. గత అనుభవాల ఆధారంగా ఈ ఏడాది కూడా నిపా వ్యాప్తిని సమర్థంగా అడ్డుకుంటామని మంత్రి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా, షిగెల్లా కేసులు పెరగడానికి ఎన్నికల కోడ్ కారణంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు ఆలస్యమయ్యాయని మంత్రి పేర్కొన్నారు. చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు

మనవార్తకి
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..
TGTEL/25/A1132

# వైభవ్ సూర్యవంశీ గొడవకు అసలు కారణం ఇదే..



శ్రీలంక వేదికగా దాంబులా వేదికగా జరుగుతున్న ట్రై సిరీస్‌లో భారత యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీ ప్రత్యర్థి ఆటగాడిని నెట్టేసిన ఉదంతం వెనుక అసలు కారణాలు బయటకు వచ్చాయి. సూపర్ ఓవర్ ఉత్కంఠలో ఇండియా-ఎ జట్టు ఓడిపోయిన తర్వాత లంక ఆటగాళ్లు మితిమీరిన వేడుకలు చేసుకోవడం, ముఖ్యంగా లంక బౌలర్ కుగాథస్ మథులన్ చేసిన తీవ్రమైన స్లెడ్జింగ్ (దూషణ) వల్లే ఈ గొడవ తారాస్థాయికి చేరినట్లు మ్యాచ్ వర్గాలు వెల్లడించాయి. ఈ ఉత్కంఠభరిత మ్యాచ్‌లో ఇండియా-ఎ జట్టుకు సూపర్ ఓవర్ లో గెలవడానికి 17 పరుగులు అవసరమయ్యాయి. లంక ఫాస్ట్ బౌలర్ కుగాథస్ మథులన్ వేసిన ఈ ఓవర్ లోని చివరి మూడు బంతులను వైభవ్ సూర్యవంశీ ఎదుర్కొన్నాడు. ఒక బౌండరీతో సహా కేవలం 6 పరుగులు మాత్రమే చేయగలిగాడు. దీనివల్ల భారత్ కేవలం 9 పరుగులకే పరిమితమై, వరుసగా రెండో మ్యాచ్‌లోనూ ఓటమిని చవిచూడాల్సి వచ్చింది. మ్యాచ్ ముగిసిన వెంటనే వైభవ్, అతడి తోటి ప్లేయర్ సూర్యాంశ్ శెడ్గే నిరాశగా పెవిలియన్ వైపు నడుస్తుండగా లంక టీమ్ రెచ్చగొట్టేలా ప్రవర్తించింది.మైదానంలో పెరిగిన వేడి.. డిక్వెల్లా ఎంట్రీచివరి మూడు బంతుల్లో వైభవ్‌ను విజయవంతంగా అడ్డుకున్న లంక బౌలర్ మథులన్.. 15 ఏళ్ల వైభవ్‌ను ఉద్దేశించి కొన్ని ఘాటు వ్యాఖ్యలు చేశాడు. దీంతో విపరీతమైన కోపంతో వైభవ్ వెనక్కి తిరిగి సదరు బౌలర్ వైపు దూసుకెళ్లాడు. ఈ క్రమంలో లంక ఫీల్డర్ విషేన్ హలంబెజ్ మధ్యలోకి రాగా, ఆగ్రహంతో ఉన్న వైభవ్ అతడిని గట్టిగా పక్కకు తోసేశాడు. సదరు ఫీల్డర్ కూడా వైభవ్ వైపు దూసుకురావడంతో మైదానంలో ఇరు జట్ల మధ్య హోరాహోరీ పోరు జరిగే పరిస్థితి కనిపించింది. అయితే, శ్రీలంక సీనియర్ అంతర్జాతీయ క్రికెటర్ నిరోషన్ డిక్వెల్లా త్వరగా స్పందించి ఇరువర్గాలకు సర్దిచెప్పడంతో గొడవ పెద్దది కాకుండా ముగిసింది.

అంపైర్లతో తిలక్ వర్మ వాగ్వాదం.. వెనక్కి లాగిన కోచ్నిజానికి ఈ మ్యాచ్ ముగిసే సమయంలో వెలుతురు చాలా తక్కువగా ఉంది. బ్యాడ్ లైట్ కారణంగా లక్ష్యాన్ని ఛేదించడంలో భారత్ విఫలమైంది. మొదట ఈ మ్యాచ్ లో సూపర్ ఓవర్ నియమం లేదని భావించినప్పటికీ, భారత కెప్టెన్ తిలక్ వర్మ ఆన్-ఫీల్డ్ అంపైర్లతో సుదీర్ఘంగా, తీవ్రంగా వాగ్వాదానికి దిగాడు. దాదాపు 10 నిమిషాల చర్చల అనంతరం అంపైర్లు సూపర్ ఓవర్ కి అంగీకరించారు. ఈ చర్చల సమయంలో కూడా వైభవ్ సూర్యవంశీ దూకుడుగా కనిపించడంతో, భారత ముఖ్య కోచ్ హృషికేష్ కనిట్కర్ వెంటనే అతడిని వెనక్కి లాగి శాంతింపజేశారు. ఈ ఘర్షణపై మ్యాచ్ రెఫరీ ప్రదీప్ జయప్రకాష్ ఆటగాళ్లకు అధికారికంగా శిక్ష విధిస్తారా లేక కేవలం వార్నింగ్ ఇచ్చి వదిలేస్తారా అనేది చూడాలి.

# రూ.30,000 జీతంతో కూడా ధనవంతులు కావాలనుకుంటున్నారా? ఈ 5 జీవనశైలి మార్పులు, పొదుపు చిట్కాలను పాటించండి!






ఆర్థికంగా స్థిరపడటానికి ఎంత సంపాదిస్తున్నామన్నది ముఖ్యం కాదు, సంపాదించిన దాంట్లో ఎంత పొదుపు చేస్తున్నామన్నదే ముఖ్యం. చాలామంది నెల మధ్యలోనే జీతం ఖర్చైపోయి, మిగిలిన రోజులు ఇబ్బందులు పడుతుంటారు. ఇలాంటి సమస్యలకు చెక్ పెట్టడానికి ఆర్థిక నిపుణులు సూచించే అత్యంత ప్రజాదరణ పొందిన పద్ధతి '50-30-20ః రూల్.ఏమిటీ 50-30-20 రూల్?ఈ ఫార్ములా మీ నెలవారీ ఆదాయాన్ని మూడు వర్గాలుగా విభజిస్తుంది: 50శాతం -- అవసరాలు మీ జీతంలో సగం (అంటే రూ.30,000 జీతంలో రూ.15,000) కేవలం నిత్యావసరాలకు మాత్రమే వాడాలి. ఇందులో ఇల్లు అద్దె, కరెంట్ బిల్లు, కిరాణా సామాగ్రి, రవాణా ఖర్చులు, ఆరోగ్య బీమా ప్రీమియంలు వంటివి ఉంటాయి. ఇవి ఖచ్చితంగా చేయాల్సిన ఖర్చులు.30శాతం -- కోరికలు :తర్వాతి 30శాతం (అంటే రూ.9,000) మీ వ్యక్తిగత ఇష్టాల కోసం. అంటే బయట తినడం, సినిమాలు, షాపింగ్, నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రిప్షన్లు వంటివి. ఇవి లేకపోయినా బతకవచ్చు. కానీ, మనకు ఆనందాన్నిచ్చే ఖర్చులు. ఒకవేళ మీ అవసరాలు 50శాతం కంటే ఎక్కువ అవుతుంటే, ఈ కోరికల నుండి కోత విధించి అవసరాలకు సర్దుబాటు చేసుకో వాలి.3. 20శాతం -- పొదుపు, పెట్టుబడులు : చివరి 20శాతం (అంటే రూ.6,000) భవిష్యత్తు కోసం పొదుపు చేయాలి. ఇది మీ అత్యవసర నిధి కి లేదా మ్యూచువల్ ఫండ్స్, ఎస్ఐపీ (ఎౕఖ), లేదా ఇతర పెట్టుబడులకు వెళ్లాలి.రూ.30,000 జీతంతో అమలు చేయడం ఎలా?బడ్జెట్ ట్రాకింగ్: మొదటి నెలలో మీ ఖర్చులను ఒక పుస్తకంలో లేదా యాప్‌లో రాసుకోండి. అప్పుడు ఎక్కడ అనవసరమైన ఖర్చులు అవుతున్నాయో తెలుస్తుంది.ఆటోమేషన్: జీతం రాగానే, ముందుగా 20శాతం మొత్తాన్ని వేరే సేవింగ్స్ ఖాతాలోకి లేదా ఇన్వెస్ట్‌మెంట్ కోసం పంపించేయండి. ఖర్చులు పోగా మిగిలింది దాచుదాం అనుకుంటే ఎప్పటికీ పొదుపు చేయలేం. అప్పులకు దూరంగా: క్రెడిట్ కార్డ్ బిల్లులు, అనవసరమైన ఈఎంఐల జోలికి వెళ్లకపోవడమే మంచిది.జీతం రూ.30,000 అయినా లేదా అంతకంటే ఎక్కువైనా, ఈ సూత్రం మీ ఆర్థిక స్వేచ్ఛకు పునాది వేస్తుంది. చిన్న చిన్న పొదుపులే భవిష్యత్తులో పెద్ద మొత్తంగా మారుతాయి. క్రమశిక్షణతో ఈ రూల్‌ను పాటిస్తే, ఎలాంటి ఆర్థిక ఒత్తిడి లేకుండా మీరు ప్రశాంతమైన జీవితాన్ని గడపవచ్చు.

# పాకిస్తాన్‌ను ఊచకోత కోసినా హర్మన్‌ప్రీత్ అసంతృప్తి




ఐసీసీ మహిళల టీ20 ప్రపంచ కప్ 2026లో పాకిస్తాన్‌పై 64 పరుగుల తేడాతో ఘన విజయం సాధించిన తర్వాత భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ కీలక వ్యాఖ్యలు చేశారు. మ్యాచ్ ముగిసిన అనంతరం ఆమె మాట్లాడుతూ.. మ్యాచ్‌ను తాము సులువుగానే గెలిచినప్పటికీ, ఇన్నింగ్స్ ప్రారంభంలో జట్టు ఆటగాళ్లు తమపై తామే అనవసరమైన ఒత్తిడిని పెంచుకున్నారని అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా లోయర్ ఆర్డర్, మిడిల్ ఆర్డర్ బ్యాటింగ్ సమయంలో ఒత్తిడిని ఎలా జయించాలో తాము నేర్చుకున్నామని చెప్పారు.స్మృతి మంధాన ఇన్నింగ్స్ పై ప్రశంసలుఈ మ్యాచ్‌లో వైస్ కెప్టెన్ స్మృతి మంధాన పాకిస్తాన్ ఫీల్డర్లు ఇచ్చిన రెండు లైఫ్ లైన్లను అద్భుతంగా వాడుకుందని హర్మన్‌ప్రీత్ కొనియాడారు. స్మృతి 44 బంతుల్లో 68 రన్స్ చేసి జట్టుకు భారీ స్కోరు అందించింది. "మొదటి రెండు వికెట్లు త్వరగా పడిపోయినప్పుడు మేము కాస్త ప్రెజర్‌లోకి వెళ్లాం. కానీ నేను, స్మృతి క్రీజులో ఉన్నప్పుడు మ్యాచ్‌ను పూర్తిగా మా కంట్రోల్‌లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించాం. మా ఇద్దరి మధ్య కుదిరిన 91 పరుగుల భాగస్వామ్యం వల్లే పాకిస్తాన్‌పై టీ20 వరల్డ్ కప్‌లో అత్యధిక స్కోరు (170/6) చేయగలిగాం" అని హర్మన్ వివరించారురిచా ఘోష్ బ్యాటింగ్ ఆర్డర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలుఇన్నింగ్స్ ఆఖరి ఓవర్లలో కేవలం 17 బంతుల్లో 34 రన్స్ చేసి పాక్ బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టిన వికెట్ కీపర్ బ్యాటర్ రిచా ఘోష్ పై కెప్టెన్ ప్రశంసల జల్లు కురిపించారు. రిచా బ్యాటింగ్ ఆర్డర్ గురించి హర్మన్‌ప్రీత్ మాట్లాడుతూ.. "నా చేతుల్లో గనుక ఉంటే, రిచా ఘోష్‌ను మ్యాచ్ మొదటి బంతి నుంచే బ్యాటింగ్‌కు పంపించేదాన్ని. అంతలా ఆమె హిట్టింగ్ చేయగలదు. కానీ జట్టులో ఆమెకంటూ ఒక ప్రత్యేకమైన రోల్ ఉంది. ఫినిషర్‌గా ఆమె తన బాధ్యతను వంద శాతం నెరవేరుస్తోంది. దీప్తి శర్మతో కలిసి ఆఖరిలో ఆమె చేసిన 45 పరుగుల భాగస్వామ్యం మ్యాచ్‌ను మలుపు తిప్పింది" అని అన్నారు.

స్పిన్ మాయాజాలంపై దీప్తి శర్మ ఓపెన్ టాక్

ఈ మ్యాచ్‌లో 5 వికెట్లు తీసి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్న ఆల్‌రౌండర్ దీప్తి శర్మ తన బౌలింగ్ ప్లాన్ గురించి మాట్లాడారు. అంతర్జాతీయ టీ20ల్లో 166 వికెట్లతో ప్రపంచంలోనే నంబర్ వన్ బౌలర్‌గా నిలిచిన దీప్తి.. తనకు ఇలాంటి స్పిన్‌కు అనుకూలించే పిచ్‌లు అంటే చాలా ఇష్టమని చెప్పారు. "నాకు ఐసీసీ టోర్నమెంట్లలో ఆడటం చాలా ఇష్టం. ఈ పిచ్‌పై బంతి బాగా టర్న్ అవుతోంది. అందుకే నేను ప్రతి ఓవర్లోనూ బంతి వేగాన్ని మారుస్తూ బౌలింగ్ చేశాను. బంతి స్లోగా వేయడం వల్లే పాక్ బ్యాటర్లు షాట్లు ఆడలేక వికెట్లు సమర్పించుకున్నారు" అని దీప్తి శర్మ తన సక్సెస్ సీక్రెట్‌ను పంచుకున్నారు.బౌలర్ల సమిష్టి కృషి వల్లే విజయం171 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్తాన్ జట్టును భారత బౌలర్లు 106 పరుగులకే కట్టడి చేయడంపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సంతోషం వ్యక్తం చేశారు. దీప్తి శర్మ (5/10) కెరీర్ బెస్ట్ బౌలింగ్‌కు

# పాన్ కార్డు ఉన్నవారికి కొత్త రూల్స్.. కేంద్రం కఠిన నిబంధనలు జారీ.. కీలక మార్పులు ఇవే..




దేశంలో ఏవైనా ఆర్థిక కార్యకాలాపాలు నిర్వహించాలంటే పాన్ కార్డు అనేది తప్పనిసరి అని చెప్పవచ్చు. బ్యాంక్ అకౌంట్ తెరవడం దగ్గర నుంచి ఇన్‌కమ్ ట్యాక్స్ ఫైలింగ్ వరకు ప్రతీ పనికి ఈ కార్డు అవసరమే. దీంతో పాన్ కార్డుల్లో ఏమైనా మార్పులు చేస్తే దేశంలోని ప్రజలందరిపై ప్రభావితం చూపిస్తాయి. కేంద్ర ప్రభుత్వం ఇటీవల వీటిల్లో కీలక మార్పులు చేసింది. ప్రస్తుతం ఉన్న కొన్ని నిబంధనల్లో సడలింపులు ఇవ్వగా.. మరికొన్ని రూల్స్‌ను కఠినతరం చేసింది. ఆదాయపు పన్ను నిబంధనలు 2026 ప్రకారం కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. పాన్ కార్డు ఉన్న ప్రతీఒక్కరూ ఈ నిబంధనల గురించి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరముంది. కొత్త రూల్స్ ఇవే.కొత్త ఇన్‌కమ్ ట్యాక్స్ నిబంధనల ప్రకారం.. కొన్ని ట్రాన్సాక్షన్లకు పాన్ అందించాల్సిన టుంవాదేవీలకు సంబంధించి నిబంధనలను మార్చారు. ఇప్పటివరకు రూ.50 వేల కంటే ఎక్కువ గిమ్మకంకు సంబంధించి పాన్ పరిమితి రూ.10 లక్షల నుంచి రూ.20 లక్షలకు పెంచారు.పరిమితి రూ.45 లక్షలకు పెంపుఇక ఆస్తి లావాదేవీల పరిమితి రూ.30 లక్షల నుంచి రూ.45 లక్షలకు పెంచారు. ఈ పరిమితులకు మించి చేసే నగదు లావాదేవీలకు మాత్రమే పాన్ అందించాల్సి ఉంటుంది. ఇక ఇన్స్యూరెన్స్‌కుపెంపుఇక ఆస్తి లావాదేవీల పరిమితి రూ.30 సంబంధించి రూ.5 లక్షలు దాటిన ప్రీమియంలకు పాన్ కార్డు ఇవ్వాలి. పాన్ లేనివారికి రూ.2.5 లక్షల ప్రీమియం దాటితే కంపెనీలు ఐటీ శాఖకు సమాచారం అందించాలి. ఇక స్టాంప్ పేపర్ కొనుగోళ్లకు సంబంధించి పాన్ ఉన్నవారికి రూ.2 లక్షల పరిమితి ఉండగా.. లేనివారికి రూ.లక్షగా ఉంది. హోటల్స్, బాంకెట్ హాల్, ఈవెంట్ల చెల్లింపుల కోసం పరిమితిని రూ.లక్షకు పెంచారు. విదేశీ ప్రయాణ ఖర్చులు, విదేశీ కరెన్సీ కొనుగోళ్ల రూ.2 లక్షలు దాటితే పాన్ అందించాలి. పాన్ కార్డు లేనివారి కోసం ఫారం 60 స్థానంలో ఫారం 97 ప్రవేశపెట్టారు. అయితే రూ.45 లక్షలకు మించి ఆస్తి లావాదేవీలకు పాన్ పనిచేయదు.

# ధోని తర్వాత అతనే కెప్టెన్ అనుకున్న.



భారత క్రికెట్ చరిత్రలో మహేంద్ర సింగ్ ధోని మోస్ట్ సక్సెస్‌ఫుల్ కెప్టెన్ అనే విషయం కొత్తగా చెప్పాల్సిన పనిలేదు. ధోని కెప్టెన్సీలో 2007 టీ20 వరల్డ్ కప్, 2011లో వన్డే వరల్డ్ కప్, 2013లో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచింది భారత జట్టు. మూడు ఐసీసీ ట్రోఫీలు గెలిచిన ఏకైక కెప్టెన్‌గా ధోని పేరు భారత క్రికెట్ చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించి ఉంది. ధోని కెప్టెన్సీలో టీమిండియా ఒక స్వర్ణ యుగంలో ప్రయాణించచదని చెప్పవచ్చు. అలాంటి ధోని కెప్టెన్సీ నుంచి తప్పుకుంటే భారత జట్టును ఎవరు నడిపిస్తారనే కంగారు అప్పట్లో క్రికెట్ అభిమానుల్లో ఉండేది. వాటికి సమాధానంగా విరాట్ కోహ్లీ నిలిచాడు.అయితే ధోని తర్వాత టీమిండియా కెప్టెన్‌గా ఎవరు అవుతారనే విషయం తానకు ముందే తెలిసిందంటూ టీమిండియా మాజీ క్రికెటర్, మాజీ హెడ్ కోచ్, ప్రముఖ కామెంటేటర్ రవి శాస్త్రి తెలిపారు. ధోని రిటైర్మెంట్‌కి ముందు విరాట్ కోహ్లీ నెక్స్ట్ లీడర్ అనే విషయాన్ని తాను చాలా త్వరగా గుర్తించాను అంటూ రవి శాస్త్రి వెల్లడించారు. విరాట్ కోహ్లీలో ఉన్న ఆ లీడర్‌షిప్ క్వాలిటీస్ తనకు ముందు తెలిసినట్లు ఆయన పేర్కొన్నారు. విరాట్ కోహ్లీని చూసిన ప్రతి సారి.. దిగ్గజ క్రికెటర్ వీవ్ రిచర్డ్స్ తన ఆలోచనల్లోకి వస్తాడని ఆయన తెలిపారు.కాగా ధోని తర్వాత ఆ లెగసీని విరాట్ కోహ్లీ సైతం కొనసాగించిన విషయం తెలిసిందే. కోహ్లీ కెప్టెన్సీలో ఐసీసీ ట్రోఫీ రాలేదనే మాటే కానీ.. ప్రపంచ క్రికెట్‌పై భారత జట్టు ఆధిపత్యం మాత్రం అలాగే కొనసాగింది. ముఖ్యంగా టెస్టు క్రికెట్‌లో టీమిండియా ఒక తిరుగులేని శక్తిగా అవతరించింది. కోహ్లీ కెప్టెన్సీలో భారత టెస్ట్ క్రికెట్‌కు గోల్డెన్ ఎరాగా చెప్పవచ్చు. ప్రపంచ టెస్ట్ క్రికెట్‌ను కోహ్లీ సేన శాసించింది. కొమ్ములు తిరిగిన ఆస్ట్రేలియా జట్టును వారి సొంత గడ్డపై ఓడించి చరిత్ర సృష్టించింది కోహ్లీ కెప్టెన్సీలోనే. ధోని తర్వాత టీమిండియా కెప్టెన్‌గా కోహ్లీ అవుతాడనే విషయాన్ని శాస్త్రితో పాటు ధోని కూడా గ్రహించాడు. తన తర్వాత చూసుకుంటాడని బీసీసీఐ పెద్దలకు చెప్పి ధోని కెప్టెన్సీ నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే.

# మీ డబ్బును ఒకే బ్యాంక్‌లో పెడుతున్నారా? అయితే ఈ విషయం కచ్చితంగా తెలుసుకోండి!




మీ దగ్గర రూ.5 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ ఉంటే దానిని ఒకే బ్యాంకులో ఖీణలు లేదా పొదుపులలో ఉంచే బదులు వివిధ బ్యాంకులలో వ్యాప్తి చేయడం సురక్షితం. ణ×జ+జ నిబంధనల ప్రకారం.. బ్యాంకు డిఫాల్ట్ అయితే రూ.5 లక్షల వరకు మాత్రమే రక్షించబడుతుంది. చాలా మంది కష్టపడి సంపాదించిన డబ్బును సురక్షితంగా ఉంచుకోవడానికి బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ (ఖీణ) లేదా సేవింగ్స్ ఖాతా సహాయం తీసుకుంటారు. కానీ ఒక బ్యాంకు దివాలా తీసినట్లు ప్రకటించబడినా లేదా దానిపై ఏవైనా పరిమితులు విధించిగరిష్టంగా రూ.5 లక్షల (అసలు ం వడ్డీతో నా, మీ లక్షల రూపాయలు ప్రమాదంలో పడతాయని మీకు తెలుసా? ఇక్కడ ణ×జ+జ (డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారెంటీ కార్పొరేషన్) నియమాలను తెలుసుకోవడం చాలా ముఖ్యం.ఈ రూ.5 లక్షల సెక్యూరిటీ రూల్ ఏంటి?=దీ× అనుబంధ సంస్థ ణ×జ+జ బ్యాంకులో ప్రతి కస్టమర్ డిపాజిట్‌పై బీమాను అందిస్తుంది. ఈ బీమా పరిమితి ఫిబ్రవరి 2020 నుండి రూ.5 లక్షలకు నిర్ణయించబడింది.మీరు బ్యాంకులో ఖీణ లేదా పొదుపు ఖాతాలో రూ.5 లక్షల కంటే ఎక్కువ ఉంచారా? ణ×జ+జ నిగరిష్టంగా రూ.5 లక్షల (అసలు ం వడ్డీతో యమాల ప్రకారం, బ్యాంకు దివాలా తీస్తే కేవలం రూ.5 లక్షల వరకు మాత్రమే తిరిగి వస్తుంది. మీ కష్టార్జితాన్ని రక్షించుకోవడానికి, మీ డబ్బును ఒకే బ్యాంకులో కాకుండా పలు బ్యాంకులలో విడగొట్టి పెట్టుబడి పెట్టడం ఉత్తమం. అంటే ఒక బ్యాంకు విఫలమైతే ప్రభుత్వం మీకు గరిష్టంగా రూ.5 లక్షల (అసలు ం వడ్డీతో సహా) హామీ ఇస్తుంది. మీరు అదే బ్యాంకులో రూ.5 లక్షల ఖీణ చేసి, వడ్డీతో ఆ మొత్తం రూ.5.20 లక్షలు అయ్యిందని అనుకుందాం. ఈ పరిస్థితిలో బ్యాంకు విఫలమైతే, మీకు రూ.5 లక్షలు మాత్రమే వస్తాయి, పైన పేర్కొన్న రూ.20 వేలు మునిగిపోవచ్చు.ఈ మొత్తాన్ని రెండు వేర్వేరు బ్యాంకుగా విభజించండి, ఒక్కొక్కటి రూ.2.50 లక్షలు. ఇలా చేయడం ద్వాంగరిష్టంగా రూ.5 లక్షల (అసలు ం వడ్డీతో , మీరు రెండు బ్యాంకులలో ఒక్కొక్కరికి రూ.5 లక్షల కవర్ పొందుతారు, మీ రూ.10 లక్షల వరకు మొత్తం పూర్తిగా సురక్షితంగా ఉంటుంది.

TGTEL/25/A1132
జనంవార్త
ప్రతి అక్షరం.. జనం కోసం..



## ఇప్పటివరకు సమంత సంపాదించుకున్న గొప్ప ఆస్తి ఇదే..

'మా ఇంటి బంగారం" చిత్ర ప్రీ-రిలీజ్ వేడుక సోమవారం (జూన్ 15) అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నటుడు, దర్శకుడు రాహుల్ రవీంద్రన్ చేసిన ప్రసంగం అందరినీ ఆకట్టుకుంది. సమంతను ఉద్దేశించి ఆయన చేసిన ఎమోషనల్ కామెంట్స్ ఇప్పుడు నెట్టింట వైరల్ గామారాయి. ' ఇప్పుడు నేను చాలా ఎమోషనల్ గా ఉన్నాను. సమంత నటించిన ఈ సినిమాను తెలుగు థియేటర్లలో, రెండు రాష్ట్రాల్లోని ప్రేక్షకుల మధ్య చూడాలని, వారితో కలిసి చప్పట్లు కొట్టాలని కొన్నేళ్లుగా నేను ఎదురుచూస్తున్నాను' అని రాహుల్ రవీంద్రన్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో సమంతతో తనకున్న అనుబంధాన్ని చెబుతూ బాగా ఎమోషనల్ అయ్యారు రవీంద్రన్. జీవితంలో కుటుంబ సభ్యులు కాకుండా, అదృష్టం ఉంటే ముగ్గురు లేదా నలుగురు వ్యక్తులు మనకు తోడుగా నిలుస్తారన్నారు. అలాంటివారు మన కోసం ఏదైనా చేయడానికి సిద్ధంగా ఉంటారని, అలాగే వారి కోసం మనం కూడా ఏదైనా చేయడానికి సంసిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. వారితో ఒక చెడు వార్త పంచుకుంటే బాధ తగ్గుతుందని, ఒక శుభవార్త చెబితే సంతోషం రెట్టింపు అవుతుందన్నారు. అలాంటి విలువైన సంబంధాలే మనం జీవితంలో సంపాదించుకునే అసలైన ఆస్తి అని, అంత కంటే ముఖ్యమైన సంపదను జీవితంలో ఎవరూ సంపాదించలేరని రాహుల్ రవీంద్రన్ నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా, సమంతను ఉద్దేశిస్తూ "నేను నా లైఫ్‌లో సంపాదించుకున్న ఆస్తి ఈ అమ్మాయి. సామ్ మా ఇంటి బంగారం, బికాజ్ షి ఈజ్ ఫ్యామిలీ" అని రాహుల్ రవీంద్రన్ అన్నారు. సమంతను కేవలం తన కుటుంబ సభ్యురాలిగానే కాకుండా, రెండు రాష్ట్రాల్లోని ఎన్నో కుటుంబాలు ఆమెను తమ ఇంటి బంగారంలా భావిస్తాయని, అది సమంత సంపాదించుకున్న గొప్ప ఆస్తి అని ఈ డైరెక్టర్ ప్రశంసించారు. ఇన్నేళ్లుగా సమంతను తెలుసుకోవడం, ఆమె పట్ల ప్రజలకున్న ప్రేమను చూడటం తన జీవితంలో అత్యంత సంతోషకరమైన అనుభవాలలో ఒకటి అని రాహుల్ తెలిపారు. సమంత ద్వారా తనకు పరిచయమైన వారిని కూడా రాహుల్ ప్రస్తావించారు. "ఈ బంగారం వల్ల నాకు పరిచయమైన ఇంకో బంగారం మా నందు (డైరెక్టర్ నందినీ రెడ్డి) అని, ఆమె అంటే తనకు ఎంత ఇష్టమో, ఆమె సినిమాలకు తాను ఎంత మద్దతు ఇస్తానో తెలియజేశారు. ఇటీవల సమంత ద్వారా తనకు పరిచయమైన రాజ్ (రాజ్ నిడిమోరు) ను "బంగారం" అని అభివర్ణించారు రాహుల్. ఇంతమంది "బంగారం"లు కలిసి ఈ సినిమా చేస్తుండటం సంతోషంగా ఉందని రాహుల్ అన్నారు.

తన భార్యకు ఒక సూపర్ హిట్ పాటను అందించిన సినిమా "మా ఇంటి బంగారం" అని చెబుతూ, ఈ చిత్రం పెద్ద బ్లాక్‌బస్టర్ కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు. చివరగా, చిత్ర బృందానికి మరియు నటీనటులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగించారు. వేడుకలో భాగంగా, రాహుల్‌కు దోసలు వేయడం వచ్చా అనే సరదా ప్రశ్నకు

## వెల్‌కమ్ గర్ల్ నుండి కోట్లు తీసుకునే స్టార్ వరకు.

ఆమె ఎదుగుదల ఒక అద్భుతమైన సినిమా కథను తలపిస్తుంది. చిన్నతనంలో తీవ్రమైన పేదరికాన్ని అనుభవించిన ఈమె, నేడు యావత్ భారత చిత్ర పరిశ్రమ తన వైపు తిరిగి చూసేలా ఒక తిరుగులేని శక్తుగా ఎలా ఎదిగిందో చూడటం ప్రతి ఒక్కరికీ ఒక పెద్ద మోటివేషన్. సమంత కెరీర్ ప్రారంభంలో అస్సలు పూలపాన్పు కాదు. మధ్యతరగతి కన్నా దిగువ స్థాయి కుటుంబం నుండి వచ్చిన సమంత, చదువుకునే రోజుల్లో తన సొంత ఖర్చుల కోసం పార్ట్ టైమ్ ఉద్యోగాలు చేయాల్సి వచ్చింది.ఆ క్రమంలోనే కేవలం 500 రూపాయల కోసం హోటళ్లు, ఫంక్షన్లలో వెల్‌కమ్ గర్ల్‌గా కూడా పనిచేసింది. కేవలం పాకెట్ మనీ కోసం మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె, తన అందం, అభినయంతో త్వరగానే గుర్తింపు తెచ్చుకుంది. తమిళ, తెలుగు భాషల్లో చిన్న చిన్న పాత్రలతో మొదలైన ఆమె ప్రయాణం, 'ఏ మాయ చేసావె' సినిమాతో సరికొత్త మలుపు తిరిగింది.ఆ క్రమంలోనే కేవలం 500 రూపాయల కోసం హోటళ్లు, ఫంక్షన్లలో వెల్‌కమ్ గర్ల్‌గా కూడా పనిచేసింది. కేవలం పాకెట్ మనీ కోసం మోడలింగ్ రంగంలోకి అడుగుపెట్టిన ఆమె, తన అందం, అభినయంతో త్వరగానే గుర్తింపు తెచ్చుకుంది. తమిళ, తెలుగు భాషల్లో చిన్న చిన్న పాత్రలతో మొదలైన ఆమె ప్రయాణం, 'ఏ మాయ చేసావె' సినిమాతో సరికొత్త మలుపు తిరిగింది.ఆ తర్వాత విజయ్, సూర్య, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి టాప్ హీరోయిన్‌గా స్థిరపడింది. సమంత కెరీర్‌లో అత్యంత పెద్ద మైలురాయి 'పుష్ప' సినిమాలోని స్పెషల్ సాంగ్. 'ఊ అంటావా మావా.. ఊఊ అంటావా' అంటూ ఆమె వేసిన స్టెప్పులు ప్రపంచవ్యాప్తంగా ఒక సంచలనాన్ని సృష్టించాయి. కేవలం మూడు నిమిషాల నిడివి గల ఈ ఒక్క పాట కోసం సమంత ఏకంగా ఐదు కోట్ల రూపాయల పారితోషికాన్ని అందుకుంది.ఆ తర్వాత విజయ్, సూర్య, అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్ చరణ్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి టాప్ హీరోయిన్‌గా స్థిరపడింది. సమంత కెరీర్‌లో అత్యంత పెద్ద మైలురాయి 'పుష్ప' సినిమాలోని స్పెషల్ సాంగ్. 'ఊ అంటావా మావా.. ఊఊ అంటావా' అంటూ ఆమె వేసిన స్టెప్పులు ప్రపంచవ్యాప్తంగా ఒక సంచలనాన్ని సృష్టించాయి. కేవలం మూడు నిమిషాల నిడివి గల ఈ ఒక్క పాట కోసం సమంత ఏకంగా ఐదు కోట్ల రూపాయల పారితోషికాన్ని అందుకుంది.ఒక ప్రత్యేక గీతం కోసం ఈ స్థాయిలో రెమ్యూనరేషన్ తీసుకున్న మొట్టమొదటి సౌత్ ఇండియన్ హీరోయిన్‌గా ఆమె సరికొత్త రికార్డును నెలకొల్పింది. ప్రస్తుతం కేవలం కమర్షియల్ సినిమాలకే పరిమితం కాకుండా, హీరోలతో సమానంగా లేడీ ఓరియెంటెడ్ మరియు హై-వోల్టేజ్ యాక్షన్ చిత్రాల్లో నటిస్తూ తన సత్తా చాటుతోంది. ఆమె ప్రయాణంలో వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, విడాకులు మరియు 'మయోసైటిస్' వంటి ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ ఆమె ఎక్కడా వెనకడుగు వేయలేదు.

ఒక ప్రత్యేక గీతం కోసం ఈ స్థాయిలో రెమ్యూనరేషన్ తీసుకున్న మొట్టమొదటి సౌత్ ఇండియన్ హీరోయిన్‌గా ఆమె సరికొత్త రికార్డును నెలకొల్పింది. ప్రస్తుతం కేవలం కమర్షియల్ సినిమాలకే పరిమితం కాకుండా, హీరోలతో నటిస్తూ తన సత్తా చాటుతోంది. ఆమె ప్రయాణంలో వ్యక్తిగత జీవితంలో ఎన్నో ఒడిదుడుకులు, విడాకులు మరియు 'మయోసైటిస్' వంటి ప్రాణాంతక ఆరోగ్య సమస్యలు ఎదురైనప్పటికీ ఆమె ఎక్కడా వెనకడుగు వేయలేదు.



## రామ్ చరణ్ 'పెద్ది' నుంచి మరో సర్‌ప్రైజ్.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ లేటెస్ట్ సినిమా 'పెద్ది' ప్రభంజనం కొనసాగుతోంది. జూన్ 04న విడుదలైన ఈ మెగా మూవీ ఇప్పటికే రూ. 400 కోట్లకు చేరువలో ఉంది. రెండో వారంలోనూ ఈ సినిమాకు సాలిడ్ కలెక్షన్లు వస్తుండడం విశేషం. దీనికి తోడు సినిమా టికెట్ల రేట్లు తగ్గడం, అలాగే కొత్త సీన్లను యాడ్ చేస్తామని చెబుతుండడంతో పెద్ది సినిమా కలెక్షన్లు మరింత పెరిగే అవకాశముందని ట్రేడ్ నిపుణులు అంచనా వేస్తున్నారు. కాగా పెద్ది సినిమా విజయానికి పాటలు కూడా ప్రధాన కారణమని చెప్పవచ్చు. ఆస్కార్ విజేత ఏ ఆర్ రెహమాన్ అందించిన స్వరాలు ఆడియెన్స్ ను ఉర్రూతలూగించాయి. ఈ నేపథ్యంలో పెద్ది సినిమాకు బోలెడంత హైప్ తీసుకొచ్చిన 'చికిరి చికిరి' సాంగ్ ఫుల్ వీడియో వచ్చేసింది. సినిమా రిలీజ్ కు ముందు అంటే ఏడు నెలల క్రితం ఈ సాంగ్ లిరికల్ వీడియో రిలీజైనప్పుడు ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ పాట రీల్స్, రీక్రియేట్ వీడియోలే కనిపించాయి. ఇప్పుడు అభిమానులను సర్ ప్రైజ్ చేస్తూ చికిరి చికిరి సాంగ్ ఫుల్ వీడియోను రిలీజ్ చేశారు మేకర్స్.కాగా చికిరి చికిరి సాంగ్ లో వచ్చే కొన్ని లిరిక్స్‌పై అభ్యంతరాలు, విమర్శలు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే వాటిని సరిచేసి థియేటర్ లో కొత్త సాంగ్ ను రిలీజ్ చేశారు. ఇదిలా ఉంటే పెద్ది న్యూ వెర్షన్ సన్నివేశాలు బుధవారం (జూన్ 17) నుంచి థియేటర్లలో ప్రదర్శితం కానున్నాయి. హీరోయిన్‌కు సంబంధించిన మూడు సీన్లు, అలాగే జగపతిబాబు గారికి ఒక సీన్ పెద్ది కొత్త వెర్షన్ లో యాడ్ కానున్నాయి. ఇక పెద్ది సినిమా విషయానికి వస్తే.. వృది సినిమాస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా పెద్ది చిత్రాన్ని నిర్మించారు. జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటించింది. అలాగే జగపతిబాబు, శివరాజ్ కుమార్, దివ్యేందు శర్మ, రావు రమేష్, బొమన్ ఇరానీ, రవి కిషన్, కమెడియన్ సత్య, చమ్మక్ చంద్ర, అజయ్ ఘోష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు.

## డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మకు భారీ ఊరట



ప్రముఖ సినీ దర్శకుడు రామ్‌గోపాల్ వర్మకు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై నాంపల్లి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న రెండు క్రిమినల్ కేసుల విచారణను రద్దు చేయాలంటూ దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం.. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు దిగువ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరుకావాల్సిన అవసరం లేదని మినహాయింపు ఇచ్చింది. అలాగే పోలీసులు, ఫిర్యాదుదారులకు నోటీసులు జారీ చేసింది. న్యాయమూర్తి జగన్నగారి శ్రీనివాస్ రావు ఈ పిటిషన్లను విచారించారు. నాంపల్లిలోని మూడో అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసు నంబర్లు 9473/2020, 9469/2020లను కొట్టివేయాలని, తదుపరి విచారణపై స్టే విధించాలని వర్మ తరఫు న్యాయవాది రాజగోపల్లవన్ తాయి వాదనలు వినిపించారు.ఈ కేసుల మూలాలు 2018లో విడుదలైన 'జీఎస్‌టీ (గాడ్, సెక్స్ అండ్ ట్రూత్)' షార్ట్ ఫిల్మ్ వివాదంలో ఉన్నాయి. అమెరికన్ అడల్ట్ ఫిల్మ్ నటి మియా మాల్కోవా ప్రధాన పాత్రలో రూపొందిన ఈ చిత్రంపై అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. మహిళలను కేవలం లైంగిక వస్తువులుగా చూపించారంటూ పలు మహిళా సంఘాలు ఆందోళనలు చేపట్టాయి. వివాదం తీవ్రరూపం దాల్చిన నేపథ్యంలో వర్మ పలు టెలివిజన్ చర్చా



## ఇంత అందమైన హీరోయిన్ను పట్టించుకోవడం లేదే.

అందాల భామ నందిత శ్వేత.. చేసింది తక్కువ సినిమాలే అయినా మంచి క్రేజ్ సొంతం చేసుకుంది ఈ వయ్యారి భామ. తెలుగు, తమిళ్, కన్నడ భాషల్లో సినిమాలు చేసి మెప్పించింది ఈ అందాల భామ. ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమాతో టాలీవుడ్ కు పరిచయం అయ్యింది ఈ బ్యూటీ. తొలి సినిమాతోనే నటిగా మంచి మార్కులు తెచ్చుకుంది నందిత శ్వేత.

2016లో వచ్చిన ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమా మంచి విజయాన్ని అందుకుంది. నిఖిల్ హీరోగా నటించిన ఈ సినిమాలో నందిత సెకండ్ హీరోయిన్ గా నటించింది. అలాగే దెయ్యంగా కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. ఎక్కడికి పోతావు చున్నవాడ సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో దాంతో నందిత శ్వేత పేరు మారుమ్రోగింది.

2016లో వచ్చిన ఎక్కడికి పోతావు చిన్నవాడా సినిమా మంచి విజయాన్ని అందుకుంది. నిఖిల్ హీరోగా నటించిన ఈ సినిమాలో నందిత సెకండ్ హీరోయిన్ గా నటించింది. అలాగే దెయ్యంగా కనిపించి తన నటనతో ఆకట్టుకుంది. ఎక్కడికి పోతావు చున్నవాడ సినిమా మంచి విజయాన్ని అందుకోవడంతో దాంతో నందిత శ్వేత పేరు మారుమ్రోగింది. ఆతర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. టాలీవుడ్ లో బ్యాక్ బ్యాక్ సినిమాలు చేసింది. యంగ్ హీరోల సరసన నటించి మెప్పించింది. అలాగే నటనతో పాటు గ్లామర్ పరంగానూ ప్రేక్షకులను అలరించింది ఈ వయ్యారి భామ. పలు సినిమాల్లో హీరోయిన్ గా మరికొన్ని సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గానూ నటించింది నందిత. కానీ ఆశించిన స్థాయిలో ఈ అమ్మడికి అవకాశాలు రాలేదు. ఆతర్వాత ఈ అమ్మడికి వరుస ఆఫర్స్ క్యూ కట్టాయి. టాలీవుడ్ లో బ్యాక్ బ్యాక్ సినిమాలు చేసింది. యంగ్ హీరోల సరసన నటించి మెప్పించింది. అలాగే నటనతో పాటు గ్లామర్ పరంగానూ ప్రేక్షకులను అలరించింది ఈ వయ్యారి భామ. పలు సినిమాల్లో హీరోయిన్ గా మరికొన్ని సినిమాల్లో సెకండ్ హీరోయిన్ గానూ నటించింది నందిత. కానీ ఆశించిన స్థాయిలో ఈ అమ్మడికి అవకాశాలు రాలేదు. అప్పుడెప్పుడో హాట్ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటించిన థ్రిల్లర్ డ్రామా మంగళవారం సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా కనిపించి ఆకట్టుకుంది నందిత శ్వేత. ఇప్పుడు ఈ చిన్నదానికి అనుకుంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో సోషల్ మీడియాతోనే బిజీ బిజీగా గడిపేస్తుంది ఈ వయ్యారి భామ. రకరకాల ఫొటోలతో కుర్రాళ్ల మతిపోగొడుతోంది నందిత. అప్పుడెప్పుడో హాట్ బ్యూటీ పాయల్ రాజ్ పుత్ హీరోయిన్ గా నటించిన థ్రిల్లర్ డ్రామా మంగళవారం సినిమాలో పోలీస్ ఆఫీసర్ గా కనిపించి ఆకట్టుకుంది నందిత శ్వేత. ఇప్పుడు ఈ చిన్నదానికి అనుకుంతగా ఆఫర్స్ రావడం లేదు. దాంతో సోషల్ మీడియాతోనే బిజీ బిజీగా గడిపేస్తుంది ఈ వయ్యారి భామ. రకరకాల ఫొటోలతో కుర్రాళ్ల మతిపోగొడుతోంది నందిత. ఇక సోషల్ మీడియాలో రెగ్యులర్ గా ఫోటోలు షేర్ చేస్తూ అభిమానులను ఆకట్టుకుంటుంది నందిత శ్వేత. తాజాగా ఈ బ్యూటీ షేర్ చేసిన

PUBLISHED AND OWNED BY DUSARI KASTURI, PRINTER B SANDHYA RANI PRINTED AT M/S.KAKATIYA PRINTERS 2-24-96/9, NEAR SRI KRISHNA PHARMA, LAXMINARAYANA NAGAR, IDA UPPAL, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500039, PUBLISHED AT H.NO. 9-875/104/3A, BAPUJI COLONY, NEAR VIJAYA HOSPITAL NAGARAM , MEDCHAL MALKAJ-GIRI, TELANGANA - 500083.,EDITOR : DUSARI RAVINDER GOUD, PRGI REGISTRATION NUMBER TGTEL/25/A1132, CELL :8522055889 MAIL ID:dusari kasturi9@gmail.com